విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
ద్విభాషా దినపత్రిక
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 244 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 6 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 244 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 6 SUNDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ‘డ్రగ్స్ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ..’ కాంగ్రెస్‌పై మోదీ ఆరోపణలు

ముంబయి: ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని విమర్శించారు.ఇటీవల దిల్లీలో రూ.వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో ఓ కాంగ్రెస్ నేత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం మహారాష్ట్రలోని వాసింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ డ్రగ్స్ కేసు గురించి ప్రస్తావించారు. యువతను కాంగ్రెస్ పార్టీ మాదకద్రవ్యాల వైపు నెట్టి.. ఆ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని భావిస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్‌ను అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోందని..ఆ పార్టీ ప్రమాదకరమైన అజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు.

## ఓపిక నశించింది.. ఇదే చివరి ఛాన్స్: సుప్రీం కోర్టు



దిల్లీ: రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది.“ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది” అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

## పాక్‌లో పర్యటన మాత్రమే.. ఆ దేశంతో చర్చల్లేవు: జై శంకర్

దిల్లీ: కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబర్ 15-16 తేదీల్లో ఇస్లామాబాద్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సంఘం వార్షిక సమావేశానికి ఆయన హాజరుకానున్నారు.పాక్ పర్యటన గురించి మాట్లాడుతూ ఆ దేశంతో ఎలాంటి ద్వైపాక్షిక చర్చలు ఉండవని తేల్చిచెప్పారు.“నేను బహుళపక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నా. భారత్-పాకిస్థాన్ సంబంధాలు గురించి మాట్లాడేందుకు కాదు. ఎస్‌సీఓలో సభ్యుడిగా ఆ దేశంలో పర్యటిస్తున్నా. నేనొక మర్యాదగల పౌరుడిని.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తాను” అని జై శంకర్ వెల్లడించారు. అలాగే సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఆఫ్ రీజినల్ కో-ఆపరేషన్‌లో విషయంలో ఎలాంటి పురోగతి లేకపోవడం గురించి ప్రస్తావించారు. “కొన్ని చిన్న కారణాల వల్ల సార్క్ సమావేశాలు జరగడం లేదు. సార్క్‌లోని ఒక సభ్యదేశం.. ఆ గ్రూప్‌నకే చెందిన దేశంపై ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోంది” అని పాకిస్థాన్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఆ దేశం చర్యల వల్లే సార్క్ సమావేశాలు ఆగిపోయాయని.. అయితే పూర్తిగా ప్రాంతీయ కార్యకలాపాలు నిలిచిపోయాయని దానర్థం కాదని వెల్లడించారు. ఇంకా చెప్పాలంటూ గత ఐదారేళ్లుగా.. భారత ఉపఖండంలో మరింతగా ప్రాంతీయ సమైక్యత పెరిగింద న్నారు.ఈసారి ఎస్‌సీవో సదస్సుకు ఆతిథ్యమిస్తోన్న పాకిస్థాన్ నుంచి ప్రధాని మోదీకి ఆహ్వానం అందినట్లు ఆగస్టు 30న కేంద్రం ధ్రువీకరించిన విషయం తెలిసిందే. ఈ శిఖరాగ్ర సమావే శంలో ఎస్‌సీఓ సభ్య దేశాలకు చెందిన ప్రతినిధులు ఆయా దేశాల మధ్య ఆర్థిక, సామాజిక-సాంస్కృతిక, మానవతా సహకారం



తదితర అంశాలపై చర్చించనున్నారు.కశ్మీర్ సమస్య, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్ తీరుతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారిపోయాయి. అలాంటి పాకిస్థాన్‌కు దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత తొలిసారి భారత విదేశాంగ మంత్రి వెళ్తుండటం విశేషం. షాంఘై శిఖరాగ్ర సదస్సుకు భారత ప్రతినిధి బృందానికి జైశంకర్ నాయకత్వం వహిస్తారని, ఆయన కేవలం ఈ సదస్సు కోసం మాత్రమే వెళ్తున్నారని జైశ్వాల్ స్పష్టంచేశారు. గతంలో 2015 డిసెంబర్‌లో అఫ్గానిస్థాన్ అంశంపై పాకిస్థాన్‌లో జరిగిన కాన్ఫరెన్స్‌కు అప్పటి భారత విదేశాంగమంత్రిగా ఉన్న సుష్మాస్వరాజ్ హాజరైన విషయం తెలిసిందే.షాంఘైలో 2001లో జరిగిన శిఖరాగ్ర సదస్సులో ఎస్‌సీవో ఏర్పాటైంది. తొలుత ఇందులో రష్యా, చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజికిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌లు ఉండగా.. 2017లో భారత్, పాకిస్థాన్‌లు శాశ్వత సభ్యత్వం పొందాయి. గతేడాది భారత్ ఆతిథ్యంలో వర్చువల్‌గా జరిగిన ఈ సదస్సు సందర్భంగా ఇరాన్ శాశ్వత సభ్య దేశంగా చేరింది.

## ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్య



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా తెలుగుదేశం నేత దామచర్ల సత్య శనివారం బాధ్యతలు చేపట్టారు. తనకు అప్పగించిన బాధ్యతలు సమర్థంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.కష్టనష్టాల్లో వెన్నంటే ఉంటూ తను ఈ స్థాయికి వచ్చేందుకు సహకరించిన కొండెపి ప్రజలకు ఈ సందర్భంగా ఆయన కృజజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్, డోలా బాలవీరాంజనేయస్వామి పలువురు పార్టీ నేతలు సత్యకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ.. “రామాయపట్నం, బందరు పోర్టులను వచ్చే 5 ఏళ్లలో పూర్తి చేస్తాం. బోర్డు ద్వారా రూ.20వేల కోట్లు విలువైన అభివృద్ధి పనులు చేపడతాం. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేసిన కృషి వల్లే ఎన్నో ఉపాధి అవకాశాలు లభించాయి. మత్స్యకారులకు మేలు జరిగేలా ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి బోర్డు ద్వారా కృషి చేస్తాం” అని తెలిపారు.

## ఆ ద్రోహులను చేర్చుకునేదే లేదు: ఉద్ధవ్ ఠాక్రే



ముంబయి: త్వరలో మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు.అధికారపక్ష నేతలు త్వరలో నిరుద్యోగులుగా మారనున్నారని.. అయితే, ఆ ద్రోహులకు మాత్రం తమ పార్టీలో ప్రవేశం లేదన్నారు.“అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధమవుతోంది. మరికొన్ని రోజుల్లో అధికార పార్టీ నేతలు నిరుద్యోగులుగా మారడం ఖాయం. ఆ సమయంలో వారంతా ఉద్యోగాల కోసం మళ్లీ మా వద్దకు వస్తారు. కానీ, అలాంటి దేశ ద్రోహులకు పార్టీలో చోటు ఉండదు. వారికి ఉద్యోగం ఇవ్వబోను” అని ఠాక్రే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. 2022లో రాష్ట్రంలో రాజకీయ అస్థిరత నెలకొందని.. ఆ తర్వాత ప్రధాని మోదీ ఎలాంటి భారీ ప్రాజెక్టును మహారాష్ట్రలో ప్రారంభించలేదని విమర్శించారు.కాగా.. ఏక్‌నాథ్ శిందే తిరుగుబాటుతో శివసేన (యూబీటీ)లో చీలిక ఏర్పడింది. దీంతో చాలా మంది మంత్రులు రాజీనామా చేయడంతో మహారాష్ట్రలో రాజకీయ గందరగోళం ఏర్పడింది. సొంత పార్టీ నేతలే తిరుగుబాటు చేయడంతో సీఎంగా ఉన్న ఉద్ధవ్ ఠాక్రే తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత భాజపా నేతృత్వంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఏక్‌నాథ్ శిందే సీఎం బాధ్యతను స్వీకరించారు. ఆ వర్గాన్ని ఉద్దేశిస్తూ ఉద్ధవ్ ఠాక్రే తాజాగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. మళ్లీ తమ పార్టీలో చేరాలనుకుంటే అసలు అనుమతించేది లేదని స్పష్టం చేశారు.

# అబార్షన్‌లు చేయాలంటే డాక్టర్‌లకు అనుమతి తప్పనిసరి

- అల్ట్రా స్కానింగ్ సెంటర్ లపై పోలీసులను కలుపుకొని డికాయ్ ఆపరేషన్ నిర్వహించాలి
- ఆర్ ఎం పి లకు శిక్షణ, ఉల్లంఘనపై హెచ్చరికలు జారీ చేయాలి
- అబార్షన్ కు సంబంధించిన ఔషధాల వినియోగంలో విధిగా డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఉండాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 05 : గర్భస్థ పిండ లింగ నిర్ధారణను వెల్లడించడం నిషేధమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధరణను, వెల్లడి, లింగ ఎంపిక నిషేధంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కమిటీ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడిని అరికట్టేలా అధికారులు డికాయ్ ఆపరేషన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డికాయ్ ఆపరేషన్ లో పోలీసులను చేర్చాలని, స్కానింగ్ ఫలితాలు వెల్లడించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అల్ట్రా స్కానింగ్ సెంటర్ యజమానులకు చట్టంపై అవగాహనతో పాటు శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ వైద్యులను సమావేశపరిచి చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఆర్ ఎం పి లకు శిక్షణ, ఉల్లంఘనపై హెచ్చరికలు జారీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాస్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు అవసరమన్నారు. 24 గంటలు పనిచేయాలని, సమాచారం ఇచ్చిన వెంటనే చర్యలకు ఉపక్రమించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. అబార్షన్ కొరకు డాక్టర్లు విధిగా అనుమతులు పొందాల్సిందేనని జిల్లా కలెక్టర్ చెప్పారు. లింగ




నిర్ధరణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రజలకు తెలియపరచాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లను కమిటీలో సభ్యులుగా చేర్చాలన్నారు. గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అబార్షన్ చేయించుకోడానికి బాపట్ల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లే వారిపై నిఘా ఉంచాలన్నారు. పొరుగు జిల్లాల కలెక్టర్ ల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలన్నారు. అబార్షన్ కు సంబంధించిన ఔషధాల వినియోగంలో విధిగా డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఉండాలన్నారు. ఔషధాల దుకాణాలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు నియంత్రణ ఉండాలని, గైనకాలజిస్ట్ ప్రిస్క్రిప్షన్ ఉన్న వారికే ఔషధాలు విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్ట్రా స్కానింగ్ సెంటర్ పునరుద్ధరణపై పక్కాగా పరిశీలన ఉండాలన్నారు. చట్టంపై అవగాహన కల్పిస్తూ రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర పబ్లిక్ ప్రదేశాలలో ప్రచార పత్రాలు, గోడపత్రాలు ఉంచాలన్నారు. అలాగే థియేటర్లు, టీవీ చానల్స్ లలో ప్రచారం చేయాలన్నారు. లింగ నిర్ధరణ పరీక్షలలో గర్భస్థ పిండ లింగ నిర్ధరణను వెల్లడిస్తే సదరు వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి వాణి చెప్పారు. డికాయ్ ఆపరేషన్ జరగాలన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విధులు నిర్వహిస్తే బాధ్యత తీరిపోతుందనే భావన విడిచిపెట్టి నిజాయితీ, మానవతా దృక్పథంతో అధికారులు పని చేయాలన్నారు. లింగ నిర్ధరణ వెల్లడించడం, అబార్షన్ చేయడంపై గర్భిణుల తల్లిదండ్రులు, బంధువులు నాయకులతో రాజీ పడుతున్నారని వివరించారు. రాజీ పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్ల పునరుద్ధరణ సమయంలో నిశితంగా పునః పరిశీలన చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు పనిచేయాలన్నారు. షాడోస్ ఎన్జీవో డైరెక్టర్ డాక్టర్ డేవిడ్ సన్ సాల్మన్ చేసిన పలు సూచనలపై అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ శేషు కుమార్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రోహిణి రత్నశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## పక్కా వ్యూహం.. 1500 మంది జవాన్‌లు.. 2 రోజుల ఆపరేషన్



ఛత్తీస్‌గఢ్: దండకారణ్యం ఉలిక్కి పడింది. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ-నారాయణ్‌పుర్ సరిహద్దులో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 36 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.ఇప్పటి వరకు 31 మంది మృతదేహాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ భారీ ఆపరేషన్ గురించి కీలక వివరాలను పోలీసు ఉన్నతాధికారులు మీడియాకు వెల్లడించారు.ఈ ఎన్‌కౌంటర్‌లో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)కి చెందిన 1500 మంది పోలీసులు పాల్గొన్నట్లు దంతెవాడ అడిషనల్ ఎస్పీ ఆర్కే బర్‌మన్ తెలిపారు. పక్కా వ్యూహంతో రెండు రోజుల పాటు ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించారు. అక్టోబరు 3 ఉదయమే ఆపరేషన్ ప్రారంభించినట్లు చెప్పారు. మావోయిస్టులకు చెందిన కంపెనీ నెంబర్ 6, తూర్పు బస్తర్ డివిజన్ దళాలు గవాడి, థుల్‌థులి, నెందూర్, రెంగవయా గ్రామాల్లో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం వచ్చిందని, దానిని రూఢీ చేసుకున్న తర్వాత ఆపరేషన్ చేపట్టామని తెలిపారు.“ఆపరేషన్ చేపట్టేందుకు భద్రతాబలగాలు తీవ్రంగా శ్రమించాయి. మావోయిస్టుల కంట పడకుండా ఎత్తైన కొండ ప్రాంతానికి చేరుకునేందుకు 10 కి.మీ మేర ద్విచక్రవాహనాలపై వెళ్లి, ఆ తర్వాత 12 కి.మీ మేర నడవాల్సి వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. నెందూర్, థుల్‌థులి గ్రామాల్లో చీకటి పడేవరకు కొనసాగాయి. శుక్రవారమే 28 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. శనివారం మరో 3 లభ్యమయ్యాయి. ఈ ఆపరేషన్‌కు సెంట్రల్ రిజర్వ్ పోలీసు బలగాలు కూడా సహకారం అందించాయి.” అని ఆర్కే బర్‌మన్ వెల్లడించారు.మృతి చెందిన మావోయిస్టులను పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందిన వారిగా గుర్తించామని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పేర్కొన్నారు. మృతదేహాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాత వారు ఎవరెవరన్నది తేలుతుందని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో ఓ జవాన్‌కు తీవ్రంగా గాయాలయ్యాయని, ప్రస్తుతం అతడికి చికిత్స కొనసాగుతున్నట్లు చెప్పారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సుందర్‌రాజ్ తెలిపారు. ఏకే-47 రైఫిల్, ఎస్ఎల్ఆర్, ఇన్‌సాస్, ఎల్ఎంజీతోపాటు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు.తాజా ఎన్‌కౌంటర్‌తో బస్తర్ రీజియన్‌లో ఈ ఏడాది మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య 188కి చేరింది. చివరిగా ఏప్రిల్ 16న కాన్కేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది మృతి చెందారు. వారిలో ఉన్నత కేడర్‌కు చెందిన వారు కూడా ఉన్నట్లు అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

## తప్పులు సరిదిద్దుకుంటా..

### పార్టీ పెద్దలకు ఎమ్మెల్యే కొలికపూడి వివరణ



అమరావతి: తిరువూరు పంచాయితీ ఎన్టీఆర్ భవన్‌కు చేరింది. వరుస ఫిర్యాదులతో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ను పిలిపించింది.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, వర్ల రామయ్య, సత్యనారాయణరాజు తదితరులు కొలికపూడితో మాట్లాడారు. తిరువూరులో జరిగిన పరిణామాలపై వివరణ కోరారు. “నా పనితీరు వల్ల క్యాడర్‌లో సమన్వయ లోపం ఏర్పడింది, సమస్యలు సరిదిద్దుకోవాల్సిన బాధ్యత కూడా నాదే. నా వల్ల కొందరికి ఇబ్బందులు వస్తాయని ఊహించలేదు. పార్టీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం తిరువూరులో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తా. నా వల్ల తలెత్తిన ఇబ్బందులను సరిచేసుకుంటా” అని పార్టీ పెద్దలకు కొలికపూడి చెప్పినట్టు సమాచారం.ఎమ్మెల్యే కొలికపూడిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇటీవల మీడియా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. మీడియా ప్రతినిధులను కించపరిచేలా ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని తెలిపారు. కొలికపూడి బెదిరించారంటూ కొన్ని ఆధారాలను సీఎంకు అందజేశారు. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు అన్ని విషయాలు తెలుసన్న చంద్రబాబు.. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మహిళా ఉద్యోగుల వాట్సాప్ నంబర్లకు అసభ్యకరంగా సందేశాలు పంపిస్తూ లైంగికంగా వేధిస్తున్న కొలికపూడి శ్రీనివాసరావును (మిగతా 4వ పేజీలో)

# ఎడిటోరియల్

## జైళ్లా... కులతత్వ కూపాలా!

కులతత్వం బందీఖానాలో మగ్గుతున్న మన జైళ్లకు ఎట్టకేలకు 'విముక్తి' లభించినట్టే! రాజ్యాంగం అమల్లోకొచ్చి 74 యేళ్లవుతున్నా మనుస్మృతిని మించి ఆలోచించని మన కారాగారాల దివాంధ త్వాన్ని ఎండగడుతూ గురువారం సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలిచ్చింది.ఖైదీల పుట్టుక ఆధారంగా వారిపై వివక్ష ప్రదర్శించటం, పనులు అప్పజెప్పటం రాజ్యాంగ విరుద్ధమనీ, ఈ దురాచా రాన్ని మూడు నెలల్లో కట్టిపెట్టి ఆ సంగతి తెలియజేస్తూ నివేదికలు దాఖలు చేయాలనీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం రాష్ట్రాలనూ, కేంద్ర పాలిత ప్రాంతాలనూ ఆదేశించటం హర్షించదగ్గ పరిణామం.జైళ్లు సంస్కరణాలయాలంటారు. నేరాలకు పాల్పడుతూ సమాజానికి తలనొప్పిగా మారిన వ్యక్తులను సంస్కరించటం ధ్యేయంగా కారాగారాలు ఏర్పడ్డాయి. కానీ అక్కడా బయటి సమాజంలాగే కులం కుళ్లు నిండివుందనీ, దాని ఆధారంగా భయంకరమైన వివక్ష కొనసాగుతున్నదనీ... రాజ్యాంగ అధికరణలను ఉల్లంఘిస్తూ జైళ్లలో అంట రానితనం, వెట్టిచాకిరీ రాజ్యమేలుతున్నాయనీ ఆంగ్ల వెబ్సైట్ 'ది వైర్'లో పనిచేస్తున్న పాత్రికేయు రాలు సుకన్యా శాంత నాలుగేళ్ల క్రితం పరిశోధనాత్మక కథనం రాశారు.దాని ఆధారంగా నిరుడు సుప్రీంకోర్టులో ఆమె ప్రజాప్రయోజన వ్యాజ్యం కూడా దాఖలు చేశారు. ఆ పిటిషన్ పర్యవసానంగానే తాజా తీర్పు వెలువడింది. వలస పాలకుల హయాంలో ఎప్పుడో 1894లో రూపొందిన కారా గారాల చట్టం ఆధారంగా తయారైన మాన్యువల్లోని అంశాలే అన్ని జైళ్లలో అమలవుతున్నాయి. వాటిని పాలకులెవరూ పట్టించుకోలేదని కాదు. 2016లో కేంద్రం నమూనా మాన్యువల్ను తీసు కొచ్చింది. నిరుడు నమూనా జైళ్ల చట్టం కూడా రూపొందింది. కానీ జైళ్లు, మాన్యువల్స్ ఏమాత్రం మారలేదు. కానీ అడిగేదెవరు?నిర్బంధానికీ పుట్టకకూ, నిర్బంధానికీ నిరక్షరాస్యతకూ, నిర్బంధానికీ నిస్సహాయతకూ మధ్య అవినాభావ సంబంధం ఉన్నదని మన దేశంలో పదే పదే రుజువవుతోంది. జైలు శిక్షలు అనుభవిస్తు న్నవారు మాత్రమే కాదు, విచారణలో ఉన్న ఖైదీల్లో సైతం అత్యధికులు నిరుపేదలూ, నిరక్ష రాస్యులూ, అట్టడుగు కులాలవారూ, ఆదివాసీలూ ఉండటం యాదృచ్ఛికం కాదు. ఈ వర్గాలవారు దాదాపు 65 శాతం వరకూ ఉంటారు. ప్రపంచ దేశాల్లో ఈ వర్గాల సగటు 32 శాతానికి మించదని అనేక నివేదికలు చెబుతున్నాయి.యూపీఏ ఏలుబడిలో చేయని నేరానికి అరెస్టయి తొమ్మిదేళ్లపాటు ఢిల్లీ, మహారాష్ట్ర జైళ్లలో మగ్గిన పౌరహక్కుల నాయకుడు ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఇటీవల నిర్దోషిగా విడుదలయ్యాక మీడియా సమావేశంలో ప్రధానంగా ప్రస్తావించింది జైళ్లలోని కుల వివక్ష గురించే. జైళ్లలో కుల వ్యవస్థ అమలవుతోందనీ, ఖైదీలకు కులాన్నిబట్టి పనులు ఇవ్వాలని మాన్యువల్లో సైతం ఉన్నదనీ ఆయన చెప్పినప్పుడు అందరూ నివ్వెరపోయారు.స్వాతంత్ర్యం వచ్చి 77 యేళ్లవుతున్నా ఈ దురాచారాలు అమలవుతున్నాయంటే బయటి సమాజంలో ఉండేవారు నమ్మలేరు. ఇవే దురాచారాలు సాధారణ పౌరులు పాటిస్తే వాటి పర్యవ సానాలు తీవ్రంగా ఉంటాయి. కఠిన శిక్షలు పడతాయి. కానీ ఎంతో నాగరికంగా కనబడే రాజ్యమే కారాగారాల్లో ఈ దారుణాలు అమలు చేయడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఉదాహరణకు దారి దోపిడీలు, ఇతరేతర నేరాలు చేస్తున్నవారు ఫలానా జాతులవారు గనుక వారిపై 'నేరస్త జాతులు' అనే ముద్రవేశారు వలసపాలకులు. రాజ్యాంగం అమల్లోకొచ్చాక అలాంటి దురాచారం రద్దయింది. కానీ ఇప్పటికీ జైళ్లలో సంచార, నేరస్త జాతులకు చెందినవారిగా కొందరిని వర్గీకరించి వారిని విడిగా ఉంచుతున్నారనీ, వారితో అమానవీయమైన పనులు చేయిస్తున్నారనీ సుప్రీంకోర్టు నిర్ధారించింది.అలాగే జైలు రిజిస్టర్లో కులం గురించిన కాలమ్ ఉండటం, ఖైదీలను కులాలవారీగా విభజించటం, అట్టడుగు కులాలవారితో మరుగుదొడ్లు శుభ్రం చేయించటం, ఇతర పారిశుద్ధ్య పనులు అప్పగించటం యథేచ్ఛగా కొనసాగుతున్నదని ధర్మాసనం గుర్తించింది. పుట్టుక ఆధారంగా వివక్ష ప్రదర్శించరాదని రాజ్యాంగంలోని 15(1) అధికరణ చెబుతోంది. 17వ అధికరణ అంటరానితనం నేరమంటున్నది. వెట్టి చాకిరీ చేయించరాదని 23వ అధికరణ అంటున్నది. ఇంకా 14వ అధికరణ పౌరులందరినీ సమానంగా చూడాలని, 21వ అధికరణ జీవించే, స్వేచ్ఛగా మసలే హక్కు కల్పించాలని నిర్దేశిస్తోంది. ఇవన్నీ ప్రాథమిక హక్కులు. ఈ హక్కులను రాజ్యమే ఉల్లంఘించటం ఎంత అపచారం!మహారాష్ట్ర మాన్యువల్ 'నేరస్త మహిళలు, వ్యభిచార మహిళలు, తార్పుడుగత్తెలు, యువ మహిళా ఖైదీలు' అంటూ విభజించిందట.'సాధారణ జైలుశిక్ష పడిన ఖైదీలు కిందికులాల వారైతే తప్ప తక్కువ స్థాయి పనులు అప్పగించరాదని ఉత్తరప్రదేశ్ మాన్యువల్ చెప్తోంది. ఫలానా కులస్తు లను మాత్రమే పారిశుద్ధ్య పనికి వినియోగించాలనీ, కిందిస్థాయి కులాలవారు వండిన ఆహారాన్ని ఆధిపత్య కులాల ఖైదీలు నిరాకరించవచ్చనీ మరో మాన్యువల్ ప్రవచిస్తోంది.వివక్ష వెనక కుల,మత విశ్వాసాలుంటే పట్టించుకోరాదని బెంగాల్ మాన్యువల్ సుద్దులు చెబుతోంది. ఇవన్నీ చూస్తే జైళ్లలో మనకు తెలియని, మన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే మరో సమాంతర వ్యవస్థ అమలవుతున్నదని అర్థమవుతుంది. ఒక సమాజ నాగరికత స్థాయిని అక్కడి జైలుని చూసి చెప్పవచ్చని విఖ్యాత రచయిత దాస్తోవిస్కీ అన్నాడు. ఇన్ని దశాబ్దాలుగా మన మధ్యే కొనసాగుతూ వచ్చిన ఈ అధమస్థాయి వ్యవస్థ మూడు నెలల్లోపు కాదు, తక్షణం రద్దు కావాలని మానవీయతగల ప్రతి ఒక్కరూ కోరుకుంటారు.

## శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్,మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ



రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 5 : రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగపు ఆధ్వర్యంలో శనివారం నాడు ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వి. విద్యాసాగర్ నాయుడు హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని, ర్యాగింగ్ రహిత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ర్యాగింగ్ కార్యక్రమాలకు పాల్పడితే పోలీసు శాఖ కేసులు నమోదు చేసి తద్వారా యువత విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలకు శాశ్వతంగా దూరమవుతారని తెలియజేశారు. జూనియర్ మరియు సీనియర్ విద్యార్థులు కళాశాలలో సోదరుభావంతో, క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ కనబరిచి సమాజంలో గుర్తింపును సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, గంజా, కొకైన్, హెరాయిన్, గుట్కా ,పొగాకు ,ఆల్కాహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం, వంటి దుష్ప్రభావాలకు గురి అవుతారని వివరించారు .మత్తు పదార్థాలకు బానిసైన వారి కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు .కావున యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన డి.ఎస్.పి ఎం ఆర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ర్యాగింగ్ 1997 ఆక్ట్ ప్రకారం నేరం రుజువైతే ఆరు నెలల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కళాశాల ఆవరణలో ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల వినియోగం వలన జరిగే అనర్థాలను విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కోసం దృశ్య రూపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ విష సంస్కృతిని ప్రతి విద్యార్థి బహిష్కరించి క్రమశిక్షణతో విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అభిప్రాయపడ్డారు. మత్తుపదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికావేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాదకరంగా మారుతుందని వివరించారు. మాట్లాడుతూ మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. మత్తుపదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోని కి తీసుకెళ్లి చైతన్యం కలిగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరియు డిఎస్పి లను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాయచోటి రూరల్ మరియు అర్బన్ ఇన్స్పెక్టర్లు వరప్రసాద్, చంద్ర శేఖర్,పోలీసు సిబ్బంది, ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ , ఎన్ ఎస్ ఎస్ అధికారి కరుణాకర్ , వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## గత నాలుగు నెలలుగా కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం ప్రశాంతంగా ఉంది



రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 5: గత ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో రాష్ట్రం గత వైసిపి అరాచకాలు దౌర్జన్యాలు అక్రమాలు అవినీతి కబ్జాలబారి నుండి ఇప్పుడిప్పుడే కోరుకుంటూ ప్రశాంతంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా అన్నారు.శనివారం అయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత ఇంత మంచి పాలన అందించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం కూటమి ప్రభుత్వం మాత్రమేనన్నారు. గత ప్రభుత్వంలో దాడులు దౌర్జన్యాలు కేసులు అరాచకాలు అక్రమాలు తప్ప ఒక్క ఉద్యోగం కూడా కల్పించిన దాఖలాలు లేవన్నారు.ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ అని చెప్పి వైసిపి అధినేత జగన్ రెడ్డి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారన్నారు.గత ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజావ్యవస్థను చిన్న భిన్నం చేశారని ఆరోపించారు.నేడు సనాతన ధర్మాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.సనాతన ధర్మం గురించి ఎవరు కించపరిచిన దాఖలాలు లేవని,గతంలో వైసిపి నేతలు కులాల మతాల మధ్య చిచ్చు పెట్టేవారని,ఇప్పుడు మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు వైసిపి నేతలు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గత ప్రభుత్వం అరాచకాలు తట్టుకోలేక వందల సంఖ్యలో కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తనయాయంలో కడప బెంగళూరు రైలు మార్గాన్ని పక్కదోవ పట్టించారని,రాయలసీమకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. ప్రాజెక్టులను పూర్తి చేసి కృష్ణాజిల్లాలను రాయలసీమ ప్రాంతానికి అందించి సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు.గత వైసిపి పాలనలో రైతులకు ఉపయోగపడే విధంగా ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేసిన దాఖలాలు లేవన్నారు. గత వైసిపి పాలనలో ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో ఉండేవని,నేడు ఆ పరిస్థితులు ఎక్కడా లేవని ప్రతినెల ఒకటి రెండు తేదీల్లో ఉద్యోగులకు జీతాలు వస్తున్నాడంతో ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు కలల ప్రాజెక్టు అని అది పూర్తి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు.నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ప్రభుత్వానికి నీరాజనం పడుతుంటే చూసి ఓర్వలేని వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు వైసిపి నేతలు ప్రజల్లో ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.తిరుమల లడ్డు విషయంలో కూడా గత ప్రభుత్వం తీవ్ర అపచారం చేసిందని కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ చేయడం క్షమించరాన్ని నేరమన్నారు.అలాగే రాష్ట్రంలోని ప్రజలందరికీ ప్రభుత్వం ఉచిత ఇసుక అందిస్తోందని సామాన్య ప్రజలు కూడా నేడు నిర్మాణాలు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు.శాంతి భద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని చెప్పారు.ఇప్పటికైనా వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు.

## మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా న్యాయసేవాధికార సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్



చెన్నూరు, రాయల్ జర్నలిజం,అక్టోబర్, 5,మహిళలు మహిళా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా పక్రుద్దీన్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో విధాన్ సే సమాధాన్ జాతీయ మహిళ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయి లో మహిళలకు జిల్లా న్యాయాధికార సంస్థ చైర్ పర్సన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ బ్లాక్ స్థాయిలో మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా పక్రుద్దీన్ మాట్లాడుతూ, బ్లాక్ స్థాయిలో మహిళలకు మహిళ చట్టాల పట్ల అవగాహన కలిగించడం జరుగుతుందని ఇలాంటి అవకాశాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కుటుంబంలో మహిళ పాత్ర ప్రత్యేకమైనదని, మహిళలు ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలకు హాజరై చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. జాతీయ కమిషన్ ఫర్ వుమెన్ కేసు స్టడీ గురించి మహిళలకు వివరించారు. రిసోర్స్ పర్సన్ న్యాయవాది హిమజా మాట్లాడుతూ, గృహహింస, వరకట్న వేధింపులు, మహిళల పట్ల క్రూరత్వం, లైంగిక వేధింపులు, అపహరణ, యాసిడ్ దాడి, అత్యాచారం, గ్యాంగ్ రేప్, మహిళలకు సమాన పనికి సమాన వేతనం, చట్టాలపైఅవగాహనకల్పించడంజరిగింది. అదేవిధంగా ఫ్యాక్టరీల చట్టం, అనైతిక ట్రాఫిక్ చట్టం 1956, మహిళల ఫిర్యాదులను పరిష్కరించడంలో ఎన్సీడబ్ల్యు పాత్ర విధులు, మహిళల మనోవేదనలను పరిష్కరించడంలో నల్సా యొక్క పాత్ర విధులు, మానవ అక్రమ రవాణా మొదలగు అంశాలను వివరించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అశ్విని మాట్లాడుతూ, వన్ స్టాప్ సెంటర్ (సఖి), లక్ష్యాలు అప్లికేషన్, ఎమర్జెన్సీ రెస్పాన్స్, రెస్క్యూ సర్వీసెస్, వైద్య సహాయం, పోలీస్ సహాయం, మానసిక ,సామాజిక మద్దతు వంటి కౌన్సిలింగ్, న్యాయ సహాయ కౌన్సిలింగ్, షెల్టర్, స్వధార్ గ్రే (కష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళ కోసం పథకం) లబ్ధిదారులు, ఆర్థిక అక్షరాస్యత, నైపుణ్య అభివృద్ధి పథకాల గురించి వివరించడమే కాకుండా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, బేసిక్ సేవింగ్స్, బ్యాంక్ డిపాజిట్ ఖాతా, చిన్న ఖాతా, అంతర్ నిర్మిత ప్రమాద బీమా తో కూడిన రూపే డెబిట్ కార్డ్, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం, బిజినెస్ కరస్పాండెంట్లు ,బ్యాంకు మిత్రలు, కౌమార బాలికల సాధికారత కోసం రాజీవ్ గాంధీ పథకం, మహిళా కోయిర్ యోజన ప్రోగ్రాం యొక్క ప్రయోజనాలు, బేటి బచావో బేటి పడావో, లింగ అసమానత, డిజిటల్ గుడ్డి – గుడ్డ బోర్డు, ఉడాన్, లక్ష సే రుబారు, కలెక్టర్ కి క్లాస్, బాల్ క్యాబినెట్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది, అలాగే ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీం, నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 7827170170 – ఆపదలో ఉన్న మహిళలకు పోలీసు ఆసుపత్రులు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సైకాలజికల్ కౌన్సిలర్ల వంటి సంబంధిత అధికారులతో లింక్ చేయడం ద్వారా రిఫరల్ ద్వారా 24%శ%7 ఆన్లైన్ సహాయాన్ని అందించడం వంటి వాటిపై మహిళలకు క్షుణ్ణంగా వివరించారు. ఉచిత న్యాయ సహాయము, నల్సా యొక్క లీగల్ ఎయిడ్ హెల్ప్ లైన్ నంబర్ 15100, ఆన్లైన్ మోడ్ ద్వారా న్యాయ సహాయ దరఖాస్తు మొదలగు అంశాలను ఈ కార్యక్రమంలో వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తమ రాజు, ఎంపీడీవో, అడ్మినిస్ట్రేటర్ గంగాదేవి, పారా లీగల్ వాలంటరీలుమహిళలు పాల్గొన్నారు.

## బదిలీ ఉద్యోగంలో ఒక భాగం



ఒంటిమిట్ట అక్టోబర్ 5 రాయల్ జర్నలిజం: ప్రతి ఉద్యోగికి బదిలీ ఉద్యోగంలో ఒక భాగమని ఒంటిమిట్ట ఎఫ్ఆర్ఓహో ప్రణీత భాయ్ అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని మంటపం పల్లి ఎఫ్ బి ఓ జె గురు ప్రసాద్ రెడ్డి, అటెండర్ బి ఓబులేసు బదిలీపై వేంపల్లి కి వెళ్తున్న నేపథ్యంలో వారికి ఒంటిమిట్ట ఫారెస్ట్ ఆఫీసు నందు శనివారంహొహొ ఒంటిమిట్ట ఎఫ్ ఎస్ ఓ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంటిమిట్ట ఎఫ్ఆర్ఓహొ ప్రణీత భాయ్ పాల్గొన్నారు. ఆయనకు శాలువా కప్పి పుష్పమాలవేసి ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ రఘు ప్రసాద్ రెడ్డి ఉద్యోగ నిర్వహణలో ఎటువంటి తప్పిదాలు లేకుండా తమ విధులను నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతము బదిలీ వెళుతున్న చోట కూడా అలాగే తమ విధులను నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని, ఉన్నత పదవులను అలంకరించాలని కోరారు.

## అన్నపూర్ణాదేవిని పూజిస్తే ధనధాన్యవృద్ధి



రాయల్ జర్నలిజం, నంబేపల్లి, అక్టోబర్ 5– అన్నపూర్ణాదేవిని పూజిస్తే ధనధాన్యవృద్ధి ,ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని అర్చకులు నాగఫణి కిషోర్ శర్మ పేర్కొన్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాలివీడు మండలం,గోపనపల్లె గ్రామం పూజారివాండ్లపల్లెలోని ఇరుగులమ్మ తల్లి ఆలయంలో శనివారం మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం వేదపండితులు మాట్లాడుతూ అన్నపూర్ణ దేవి శక్తి రూపాన్ని అర్చిస్తే బుద్ధివికాసం, సమయస్ఫూర్తి,బుద్ధి కుశలత కలుగుతాయన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## మంచినీటి సమస్య పరిష్కారం చేయండి



సిద్ధవటం రాయల్ జర్నలిజం అక్టోబర్5 : సిద్ధవటం మండలం మాధవరం–1 గ్రామపంచాయతీ రామకృష్ణాపురంలో గత కొన్ని రోజులుగా మంచినీళ్లు రావడం లేదని ఆ ప్రాంత మహిళలు నిరసన వ్యక్తం చేశారు మా గ్రామంలో ఎప్పుడు నీటి సమస్యలే తప్ప సమస్య పరిష్కారం చూపడం లేదని మహిళలు తెలియజేశారు గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్యను వివరణ కోరగా సిద్ధవటం పెన్నా నది వద్ద మాధవరం కు వచ్చే పైప్ లైన్ వద్ద సమస్య ఉందని రామకృష్ణాపురంలో నీటి సమస్య పరిష్కారం కోసం ఆ ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు ఆ ప్రాంతంలో కొన్ని నీటి సమస్యలపై కూడా ఫిర్యాదులు వచ్చాయని అవన్నీ కూడా పూర్తిగా విచారిస్తానని నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు

## నేడు రాయచోటిలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభ

### మాలమహానాడు పీలేరు నియోజకవర్గం ఇంచార్జి గెడి చిరంజీవి



రాయల్ జర్నలిజం,(వాల్మీకిపురం), 05 అక్టోబర్ 2024: మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల చలో రాయచోటి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ సభ కార్యక్రమం కోసం పీలేరు నియోజకవర్గం లోని మాలలను అందరినీ ఆహ్వానిస్తూ, మాల మహానాడు పీలేరు నియోజకవర్గం ఇంచార్జి గెడి చిరంజీవి మాట్లాడుతూ అక్టోబర్ 6వ తేదీన ఆదివారం రాయచోటి లో జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర ఎన్జీవోం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. తర్వాత ఎన్జీవో హోమ్ లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ సభ తొలిసారిగా అన్నమయ్య జిల్లాలో తలపెట్టిన హలో మాల చలో రాయచోటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీలేరు నియోజకవర్గం లో ఉన్న ప్రతీ ఒక్క అంబేద్కర్ వాదులు, వారసులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రేపటితరం పౌరులు, మహిళలు, అభిమానులు, మాల మహానాడు గ్రామ, మండల, జిల్లా నాయకులు, కమిటీ మెంబర్లు, సభ్యులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పీలేరు నియోజకవర్గం లో పీలేరు, కేవీ పల్లి, కలకడ, కలికిరి, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలంలో మాలమహానాడు అధ్యక్షులు ఆధ్వర్యంలో సభ్యులు సభకు హాజరు కావాలని తెలియజేసారు. మన జాతి ఉనికిని, ఐకమత్యాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
6 SUNDAY OCTOBER 2024


# రాజకీయ దురంధరుడు చంద్రన్న పాలనలో అవినీతి అంతం, చంద్రన్న పంతం

రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 5: నేటి దేశ రాజకీయ ముఖచిత్రంలో అత్యంత శక్తిమంతమైన రాజకీయ నాయకుడు, రాజకీయ దురంధరుడు, సుదీర్ఘ పరిపాలన దక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో అవినీతి అంతం,చంద్రన్న పంతం గా ఉండాలని,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాజకీయ నిర్ణయం తీసుకోని,బోగస్ సర్టిఫికేట్ల భూతానికి పాతరేయాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, నాయకులు వి.యన్.మునిరెడ్డి, కందుకూరి రామయ్య,దార్ల శివరామయ్య,జి.నరసయ్య యం.చంద్ భాష,జి.చంద్రాయుడు,జి.రామచంద్రారెడ్డి లు శనివారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 10 తేదీన జరిగే ఏపి రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ప్రభుత్వ సంస్థలందు శిక్షణ పొందిన కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్లను వెంటనే రెగ్యులర్ చేయడానికి తీర్మానించాలని,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో 2002 డిఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లుగా బోగస్ సర్టిఫికేట్లతో చోరబడిన వారిని ఏరివేయడానికి ప్రభుత్వం తక్షణమే నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.అవినీతి, అక్రమాలను ప్రశ్నించడమే లక్ష్యంగా పుట్టిన జనసేన పార్టీ,ఆ పార్టీ అధ్యక్షులు ,ఉప-ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బోగస్ సర్టిఫికేట్లు ఏరివేతకు రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తిర్మానం ప్రవేశం పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే స్వచ్ఛ భారత్,అచ్చే భారత్ గా భారత దేశం వెలుగొందు ఆలోచనతో ముందుకు వచ్చిన భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు వై.సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చోరవతో దశాబ్దాలుగా బోగస్ సర్టిఫికేట్లుతో ఉద్యోగాలు పొంది అక్రమ లబ్ది పొందుతున్న వారికి విధుల్లో నుంచి తొలగించి , ఆదే 2002 డిఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ శిక్షణ సంస్థలందు కోర్సు పూర్తి చేసిన వారు కాంట్రాక్టు ఉద్యోగిగానే చేరి, రెగ్యులర్ కాకుండానే ఉద్యోగ విరమణ పొందడం, ఏకంగా విధుల్లో ఉండి మరణించడం ఇలాంటి ఘటనలు కోనసాగకుండా న్యాయం చేయగలరని వారు ఆశా బావం చేశారు. అలాగే పాలును, నీరును వేరు చేసే లక్షణం ఉండే మరాళం (హంస) లాగనే కూటమి ప్రభుత్వం కూడా జెన్యూన్, బోగస్ సర్టిఫికేట్లు వేరు చేసే విజ్ఞత ప్రదర్శించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడ ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయాలేమిటంటే గతంలో ప్రభుత్వమే రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ లందు శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్సు లందు ప్రవేశం కోరకు నోటిఫికేషన్ జారీ చేసి ఇంటర్మీడియట్ లో యంపిసి మరియు బైపిసి విద్యార్హత, మార్కులు మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, లోకల్ -నాన్ లోకల్ అన్ని నియమనిబంధనలు పాటించి సీట్లు కేటాయించినట్లు వారు తెలిపారు.ఆదే విధంగా ప్రాంతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శిక్షణ సంస్థల నందు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) ట్రైనింగ్ కోర్సు నందు ప్రవేశం కోరకు నోటిఫికేషన్ జారీ చేసి ఇంటర్మీడియట్ బైపిసి విద్యార్హతతో మార్కుల మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, లోకల్- నాన్ లోకల్ అన్ని నియమనిబంధనలు తోపాటు శిక్షణ పొందిన తర్వాత విధిగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తామని అగ్రిమెంటు కూడా తీసుకోని ఒక్కోక్క సెంటర్ లో 60 మందికి ప్రవేశం కల్పించారని వారు తెలిపారు.అలాగే రెండు సెమిస్టర్లు , ఫీల్డ్ వర్క్ నేర్పి ఆరోగ్య విద్య విషయంలో 12 నెలల కాలవ్యవధిలో సుశిక్షితులుగా తయారు చేసారని, పరీక్షలు ప్రభుత్వ పర్యవేక్షణలోనే నిర్వహించి పాస్ మార్కులు వచ్చిన వారికి సర్టిఫికేట్లు జారీ చేసారని వారు తెలిపారు. 1999 సంవత్సరం ముందు వరకు ఏ జిల్లాకు,ఆ జిల్లా యూనిట్ గా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ సెలెక్సన్ కమిటీలు డైరెక్ట్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగ నియామక నిబంధనలు అనుసరించి నియామక ఉత్తర్వులు జారీచేసే విధానం ఉండేదని వారు తెలిపారు. 2002 కాంట్రాక్టు పారామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ఇచ్చి వ్రాత పరీక్ష నిర్వహించే సందర్భంగా బోగస్ శిక్షణ సంస్థల మాఫియా , వైద్య ఆరోగ్య శాఖలోని



కొంతమంది ఉద్యోగస్తులతో చేతులు కలిపి బోగస్ సర్టిఫికేట్లు వ్యాపారం చేశారు . ఆ విషయం బయట పడడంతో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రత్యేక చోరవతో హెల్త్ అసిస్టెంట్లకు సంబంధించి నోటిఫికేషన్ రద్దు చేసారని వారు తెలిపారు.అయితే అవినీతి , అక్రమాలకు ఏమాత్రం అవకాశం లేని కొత్త మార్గదర్శకాలతో తిరిగి నియామక నోటిఫికేషన్ ఇచ్చెలోపే బోగస్ శిక్షణ సంస్థల మాఫియా, వైద్య ఆరోగ్య శాఖలోని కొందరు ఆధికారుల సహకారంతో వాస్తవాలను వెలుగులోనికి రానివ్వకుండా తప్పుడు సమాచారంతో హై కోర్టును తప్పు దారి పట్టించి నోటిఫికేషన్ రద్దును అడ్డుకొన్నారని వారు తెలిపారు. బోగస్ శిక్షణ సంస్థల యొక్క వ్యాపార సామ్రాజ్యాన్ని , విస్తరింప చేసుకోవడానికి , మొదటగా బోగస్ శిక్షణ సంస్థల గుర్తింపుపై ఉన్న కేసులను క్రోడీకరించి ,, ఇరువురి ఓడంబిక మేరకు, ఒక ప్రణాళిక బద్ధంగా అందులో ఉన్న విషయాలను, న్యాయస్థానాలలో , కేసును పూర్తిగా నియమక విద్యార్హతపై దారి మళ్లించి , బోగస్ శిక్షణ సంస్థలు పదవ తరగతి క్వాలిఫికేషన్ అని , గవర్నమెంట్ శిక్షణ సంస్థల సర్టిఫికేట్లదారులు , ఇంటర్మీడియట్ క్వాలిఫికేషన్ అని,కేసును సాగదీస్తూ ,1992 సంవత్సరంలో జివో నెంబర్ 352 ద్వారా రిక్రూట్మెంట్ కు విద్యార్హత ఇంటర్మీడియట్ నుండి పదవ తరగతికి , తగ్గించారని,న్యాయస్థానాలకు చూపించి,పదవ తరగతి విద్యార్హత సరిపోతుందని , తీర్పును వారికి అనుకూలంగా పొందగలిగారని వారు వివరించారు. కోర్సు శిక్షణ వేరు , నియామకం వేరు అన్న విషయాన్ని మరిచారు ,నిజానికి 352 జీవో ఏఎన్ఎం ల కోసం ఇచ్చిన జీవో , ఇక్కడ కూడా అధికారులు ఒక లోప భూయిష్ట విధానాన్ని సరిచేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారు , ఆడవారికి శిక్షణ కోర్సు 18 నెలలు కాబట్టి విద్యార్హత పదవ తరగతి అని, మగవారికి శిక్షణ కోర్సు , 12 నెలలు కాబట్టి ఇంటర్మీడియట్ అని , నిర్ధారించారు, సబార్డినేట్ సర్వీస్ రూల్స్ లో, ఎవరి జీవో వారికి ఇవ్వకుండా, మగ మరియు ఆడ , అని, ఇరువురిని కలిపి ఇచ్చిన ప్రతి జీవోలో పొందుపరుస్తూ, ఒక కన్ఫ్యూజన్ క్రియేట్ చేశారు, ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే, నిజంగా బోగస్ (ప్రవేట్) శిక్షణ సంస్థలకు పదవ తరగతి క్వాలిఫికేషన్ తో , ఇంత కాల వ్యవధితో, ఇంతమందికి శిక్షణ ఇవ్వాలని,వారి అడ్మిషన్ విధానమేమిటి,వారికి ఎవరు పరీక్షలు నిర్వహించాలి? విధివిధానాలు రూపొందించిన జీవోలు ఏవి లేవు. అసలు మాటకొస్తే బోగస్ శిక్షణ సంస్థలకు ప్రభుత్వ గుర్తింపు ఇస్తూ ఇచ్చిన జీవోలు ఏవి లేవు, కానీ , వైద్య ఆరోగ్యశాఖలో, కొంతమంది అవినీతి అధికారులతో చేతులు కలిపిన మాఫియా, వారు ముందుగానే ప్రింట్ చేసుకున్న సర్టిఫికెట్ కు, ఈ హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగానికి, సమానమని జీవోలు ఇచ్చారు, రిక్రూట్మెంట్ కి సంబంధించిన జీవోను, ఫ్రైవేట్ శిక్షణ సంస్థలు శిక్షణ కొరకు అని అన్వయించుకొని, శిక్షణ సంస్థలకు గుర్తింపు లేని అసలు విషయాన్ని దాచిపెట్టి , వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కుమ్మక్కై , బోగస్ సర్టిఫికేట్లు వ్యాపారాన్ని కొనసాగించారని వారు తెలిపారు. ఫ్రైవేటు శిక్షణ సంస్థలు ఏ విద్యార్హతతో కోర్సు శిక్షణ ఇవ్వాలని చెప్పే ప్రామాణిక ఉత్తర్వులే లేవు. ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే, 1992లో పదో తరగతి విద్యార్హత నియమకానికి తగ్గిస్తే , ప్రభుత్వ శిక్షణ సంస్థలకు మాత్రము , 1997 వరకు ఇంటర్మీడియట్ బైపీసీ తో శిక్షణ ఇచ్చారని ,శిక్షణ ఇంటర్మీడియట్ అర్హతతో ఇచ్చి , ఉద్యోగం మాత్రం పదవ తరగతి క్వాలిఫికేషన్ అంటున్నారని ఇదెక్కడి న్యాయమని వారు ప్రశ్నించారు. ఇక్కడ కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ శిక్షణ పొందిన అభ్యర్థులకు అన్యాయమే చేశారని ,శిక్షణ విద్యార్హత వేరు , నియామకం కోసం విద్యార్హత వేరు , శిక్షణ విద్యార్హత అనే పదానికి విలువ లేకుండా కేవలం నియామకం వైపే న్యాయస్థానాన్ని నమ్మించి, కోర్సు శిక్షణ ఇవ్వడానికి క్వాలిఫికేషన్ మరుగునపెట్టి, కేవలం నియామకం క్వాలిఫికేషన్, తెరపైకి తెచ్చి బోగస్ శిక్షణ సంస్థలకు మేలు చేశారని వారు తెలిపారు. 2002 నోటిఫికేషన్ నిశితంగా పరిశీలిస్తే , విద్యార్హత గురించి మాట్లాడే అధికారులు మరియు ఇంకొంతమంది పెద్దలకు టెక్నికల్ సర్టిఫికెట్ , కేవలం మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ , కోర్సు చదివి ఉండాలని ఉంది, మరి ఆ లెక్కలోకి వస్తే , బోగస్ శిక్షణ సంస్థల యాజమాన్యాలు, రకరకాల పేర్లతో సొంతంగా ప్రింట్ చేసుకున్న , కోర్స్ నోటిఫికేషన్ లో లేదే , ఆ కోర్సు ఏరకంగా చెల్లుబాటు అవుతుంది అని వారు తెలిపారు . కోర్సు శిక్షణ మరియు చదువుకోవడానికి ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వలేదు, కానీ , ఉద్యోగాల కల్పన కొరకు, కోర్సు సర్టిఫికెట్లను సృష్టించారు, ఉన్నది లేనిది గా , లేనిది ఉన్నట్లుగా, న్యాయస్థానాలకు చూపించి , న్యాయ వ్యవస్థను సైతం మోసం చేశారని, వారు తెలిపారు, ఇదంతా , ఫ్రైవేట్ శిక్షణ సంస్థల మాఫియా, మరియు వైద్య ఆరోగ్యశాఖ లోని కొంతమంది అవినీతి అధికారుల, వ్యాపార సామ్రాజ్యంలో, వారు ఆడిన ఆటలో ప్రభుత్వ శిక్షణ సంస్థల అభ్యర్థులు తమ జీవితాలను కోల్పోయారని తెలిపారు . చక్కదిద్దాల్సిన అధికారులు , నేటికీ వారి వ్యాపారానికి వంత పాడుతూ చూసి చూడకుండా ఉండటం వల్లనే , రాష్ట్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల నష్టం జరుగుతుందని , వారు తెలిపారు,2023లో సమాచార హక్కు చట్టం, అనే అస్త్రాన్ని ఉపయోగించారని , ప్రభుత్వ శిక్షణ సంస్థలకు సంబంధించిన అభ్యర్థుల ద్వారా , విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వారు ఇచ్చినటువంటి అఫ్రిషియల్ రిపోర్ట్ బయటకు రావడంతో, ఆ యొక్క రిపోర్టులో , ప్రవేట్ శిక్షణ సంస్థలు, ఎడ్యుకేషన్ యాక్ట్ ఫాలో కాలేదని , వారు ఎక్కడ కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించబడలేదని, వారే సొంతంగా సర్టిఫికెట్ ప్రింట్ చేసుకుని అమ్ముకుంటున్నారని, అసలు నిజాలు ,బయటపడ్డాయని, న్యాయస్థానాలకు తెలియజేసి, స్పెషల్ లీవ్ పిటిషన్ వేయమని విజిలెన్స్ వారు ప్రభుత్వానికి సూచించారని వారు తెలిపారు.ఏపి పారామెడికల్ బోర్డు సెక్రటరీ గారు కూడా , ఇదే విషయాన్ని సమాచార హక్కుచట్టం ద్వారా, తెలియజేశారని వారు తెలిపారు. ఇదే విషయాన్ని, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి గారికి, మరియు వైద్య ఆరోగ్య సంచాలకుల గారికి వ్రాతపూర్వకంగా తెలియజేశారని, వైద్య ఆరోగ్య సంచాలకులు, ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని , బోగస్ సంస్థలపైన చర్యలు తీసుకొనుటకు అనుమతులు అడిగామని , సమాచార హక్కు చట్టం ద్వారా తెలియజేశారని వారు తెలిపారు. ఇంత జరుగుతున్న విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా ఉన్న అభ్యర్థులను , క్రమబద్ధీకరించారని, బోగస్ సర్టిఫికెట్ దారుల ధ్రువపత్రాలు పరిశీలించకుండానే రెగ్యులర్ చేశారని, కొంతమంది బాధితులు లోకాయుక్త సంస్థను ఆశ్రయించడం జరిగిందని,లోకాయుక్త నేరుగా రంగం లోకి దిగి, లోకాయుక్త సంస్థ లోని ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్ కి ఈనెల 25 తారీకు లోపల, సమగ్ర విచారణ జరిపి, నిజమైన రిపోర్టు అందజేయాల్సిందిగా ఆదేశించడం జరిగిందని వారు తెలిపారు. జివో యం యస్ నెంబర్ 273 హెచ్ .యం %ఢ% యప్ డబ్ల్యు 1989 ప్రకారం శిక్షణ విద్యార్హత యస్.యస్.సి మరియు ఇంటర్మీడియట్ అనేక సార్లు అసంబద్ధంగా మార్పులు చేశారని వారు వివరించారు. ప్రభుత్వ సంస్థలందు శిక్షణ పొందిన శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్సు, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) ట్రైనింగ్ కోర్సు పూర్తి చేసి కాంట్రాక్టు ఉద్యోగులుగానే మిగిలిన 100 మంది హెల్త్ అసిస్టెంట్లును వెంటనే రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే "పల్లె నిద్ర" కార్యక్రమం



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 05 : పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రారంభించిన “పల్లె నిద్ర” కార్యక్రమాన్ని ప్రతివారం జిల్లా పోలీస్ అధికారులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. “పల్లె నిద్ర” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో బసచేసినారు. ఆ గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి వివరించారు. హెల్మెట్ యొక్క ఆవశ్యకత, రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. జూదం, కోడి



పంద్యాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారి వివరాలు, అక్రమ మద్యం, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిని గురించిన సమాచారం స్థానిక ప్రజల నుండి తెలుసుకున్నారు. స్థానికంగా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న, నివాసం ఉంటున్న, అసాంఘిక కార్యకలాపాలు గురించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) 112, 100 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు తెలిపారు.

## రామసముద్రం ఏ ఓ గౌస్ బాషా బాధ్యతల స్వీకరణ



రామసముద్రం.అక్టోబర్ 5 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏ ఓ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రమణ గుండెపోటుతో మరణించడంతో మొలకల చెరువు మండలంలో అక్కడ నుండి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు.

## డిప్యూటీ తాసిల్దార్గా బాధ్యతలు చేపట్టిన నారాయణరెడ్డి



రామసముద్రం అక్టోబర్ 5 రాయల్ జర్నలిజం. రామసముద్రం డిప్యూటీ తాసిల్దార్ గా శనివారం బాధితులు స్వీకరించిన నారాయణ రెడ్డి రామసముద్రం తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు బదిలీపై నిమ్మనపల్లికి వెళ్లడంతో పీలేరు నుంచి రామసముద్రానికి బదిలీపై నారాయణరెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రైతుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. పరిష్కారం ఇచ్చే విధంగా తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీలందరికీ ఆధార్ కార్డులు ఉండేలా డ్రైవ్ నిర్వహించాలి

- ***జిల్లాలో 65 వేల మంది ఎస్టీలు ఉన్నట్లు గుర్తించాం...***
- ***ఈ నెల 8వ తేది నుండి 5వ తేదీ వరకు ఆధార్ కార్డుల జారీపై స్పెషల్ డ్రైవ్ కొనసాగించాలి...***



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 05 : ఎస్టీలందరికీ ఆధార్ కార్డులు ఉండేలా వారం రోజులు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆదివాసి దినోత్సవంలో చర్చించిన అంశాల అమలు తీరుపై అనుబంధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎస్టీల ఆవాస ప్రాంతాలలో అధికారులు వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో 65 వేల మంది ఎస్టీలు ఉన్నట్లు గుర్తించామన్నారు. 42 ఆవాస ప్రాంతాలలో అధిక జనాభా ఉన్నట్లు ప్రాథమిక అంచనా వేశామన్నారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైన నేపథ్యంలో ఎస్టీ కాలనీలలో కనీస సదుపాయాలు కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించాలంటే విధిగా ఆధార్ కార్డులు ఉండాలన్నారు. ఈ నేపథ్యంలో 8వ తేదీ వరకు ఆధార్ కార్డుల జారీపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అన్ని పంచాయతీలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. మంగళవారం నుంచి 15వ తేదీ వరకు డ్రైవ్ కొనసాగించాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాల ప్రక్రియపై 9, 10 తేదీలలో తహసిల్దార్లు పంచనామా నిర్వహించాలన్నారు. తక్షణమే ఎస్టీలకు జనన ధ్రువీకరణ పత్రాలను ఆర్డీవోలు జారీ చేయాలన్నారు. 95 ఆధార్ నమోదు కేంద్రాలు ఆయా సచివాలయం పరిధిలో నడుస్తున్నాయని, ఎస్టీలు అధికంగా ఉన్న ప్రాంతాలకు వాటిని తరలించాలన్నారు. ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు లేని ఎస్టీలను గుర్తించి తక్షణమే వారికి మేలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. 14 రోజుల్లో ఇంటి స్థలం లేని వారి వివరాలు, అవసరమైన భూమి వివరాలను ఇవ్వాలన్నారు. స్మశానాలు లేని ప్రాంతాలను గుర్తించి భూమి కేటాయించాలన్నారు. బాపట్ల పట్టణంలో సామాజిక భవనం ఏర్పాటుకు స్థలం గుర్తించాలని ఆర్డిఓను ఆదేశించారు. వారి జీవనోపాధి మెరుగుపరచడానికి 25% రుణ సదుపాయం కల్పించాలన్నారు. మత్స్య వేటకు వెళ్తున్న 355 మంది ఎస్టీలను గుర్తించి సొసైటీలుగా ఏర్పాటు చేసామన్నారు. 50 సంవత్సరాలు దాటితే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తక్షణమే దరఖాస్తులు చేయించాలన్నారు. ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఇతరులు అక్రమంగా ధ్రువీకరణ పత్రాలు పొందే అవకాశం ఉన్నందున నిశిత పరిశీలన చేయాలన్నారు. అధికారులకు సందేహం వస్తే రీసెర్చ్ మిషన్ కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ ఎస్టి గృహాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలతో భోజనం వండి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రకాశరావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఒంటిమిట్ట కోదండరామయ్య సన్నిధిలో చావలి సునీల్



రాయల్ జర్నలిజం (ఒంటిమిట్ట) అక్టోబర్ 5: ఒంటిమిట్ట కోదండరామయ్య సన్నిధిలో రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ సీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహణఆలయం మర్యాదలతో స్వాగతం పలికిన టిటిడి వేద పండితులు దర్శనానంతరం రంగ మండపంలో తీర్థప్రసాదాలు అందజేసిన టిటిడి అధికారులుఆలయ విశిష్టత గురించి రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ కు వివరించిన వేద పండితులు పాల్గొన్న స్థానిక ఉన్నతాధికారులు

# బాల్య వివాహాలను అరికట్టాలి

రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె అక్టోబర్5: లక్కిరెడ్డి పల్లి జడ్జ్ ఫైజున్నీసా పబ్లిక్ టుడే,గాలివీడు,అక్టోబర్ 5:-బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఫస్ట్ క్లాస్ కోర్ట్ జడ్జ్ షేక్ ఫైజున్నీసా పేర్కొన్నారు. శనివారం విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల



నిర్మూలన,బాలికలపై లైంగిక వేధింపులు,చిన్నారుల అక్రమ రవాణా,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు.పేదరికం,నిరక్షరాస్యత వంటివి బాల్య వివాహాలకు ప్రధాన కారణమన్నారు.బాల్యవివాహాలను గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చెయ్యలన్నారు.తద్వారా అందుకు భాద్యులైన వారందరిపై కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో న్యాయవాదులు సిద్దయ్య,వి.చన్న కృష్ణయ్య,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# చిన్నారి అశ్వీయ మృతి పట్ల సంతాపం తెలిపిన..



- ఈనెల 9న పుంగనూరుకు రానున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి..
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మాజీ ఎంపీ రెడ్డప్ప.
- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి...
- ఆశ్వియా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఎంపీ..
- చిన్న పిల్లలు, మహిళలు భద్రత పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని..
- ఆగ్రహించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి..

రామసముద్రం.అక్టోబర్ 5 రాయల్ జర్నలిజం: కూటమి ప్రభుత్వం, పోలీసులు చిన్నారి అశ్వియా అంజూమ్ కాపాడటంలో విఫలమయ్యారని మాజీమంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన అశ్వియా అంజూమ్ కుటుంబ సభ్యులను రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో కలిసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఆశ్వియ జాడ కనుక్కోలేని పరిస్థితిలో పోలీసులు ఉన్నారని విమర్శించారు.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఫైల్స్ దగ్ధం కేసులు ప్రత్యేక హెలికాప్టర్ లో డిజిపి, సిఐడి అధికారులు వచ్చారని,కానీ ఇలాంటి ఘోరం జరిగితే పోలీసులు పట్టించుకునే పరిస్థితి లేదని ఆగ్రహం చెందారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ దారుణం పై తీవ్రంగా స్పందిస్తుందని పేర్కొన్నారు.ఈ నెల 9న వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుంగనూరులో పర్యటిస్తారని తెలిపారు.చిన్నారి అశ్వియ తల్లిదండ్రులను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శిస్తారని వెల్లడించారు.పోలీసులు ఇకనైనా కేసులో పురోగతి సాధించాలని సూచించారు.పోలీసులు స్పందించిన తీరు సరిలేదని ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శలు చేశారు.కనీసం సీసీ ఫుటేజ్ లు అందుబాటులో లేవు అని, పోస్టుమార్టం రిపోర్టులో కూడా ఏముందో తెలియదని చిన్నారి తండ్రి అంటున్నారని ఆవేదన చెందారు.అనంతరం పుంగనూరు రాంపల్లిలో వైఎస్ జగన్ పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్ ప్రాంతాన్ని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప పరిశీలించారు.

**ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కామెంట్స్.....**

రాష్ట్రంలో శాంతిభద్రతలు పై ప్రభుత్వం దృష్టి సారించాలని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తెలిపారు.ఇటీవల కర్నూలులో ఒక అమ్మాయి మిస్ అయితే కనీసం పట్టించుకోలేదని ఆగ్రహించారు.ఇప్పుడు పుంగనూరు లో ఆశ్వియ అంజూమ్ మృతి దారుణం అని మండిపడ్డారు.ముడు రోజులైన పోలీసులు ఆ అమ్మాయి జాడ కనిపెట్టలేకపోయారు,చివరకు మృతదేహం లభించిందని వాపోయారు.ప్రశాంతంగా ఉన్న పుంగనూరులో ఇటువంటి ఘటన అందరినీ కలచివేసిందని చెప్పారు.మంత్రులు



వారి బాధ్యతలు మరిచి ఇతర విషయాలు పై ఫోకస్ చేస్తున్నారని విమర్శించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని దూషించడం పనిగా పెట్టుకుని మంత్రులు పని చేస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టీ, మంత్రులు వారి బాధ్యతలు నెరవేర్చాలని సూచించారు.వైఎస్ జగన్ ఈ నెల 9న అశ్వీయ తల్లిదండ్రులను కలిసి పరామర్శిస్తారని మిథున్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీం భాష, మాజీ చైర్మన్ షరీఫ్, కౌన్సిలర్లు నటరాజ, అమ్ము, పూల త్యాగరాజు, నాయకులు మల్లుపల్లి చంద్రారెడ్డి యాదవ్, ఎస్విటి సోము,రాజేష్, ఆవుల అమర, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అవతారంలో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు



రామసముద్రం. అక్టోబర్ 5 రాయల్ జర్నలిజం. మండలంలో జోరుగా దసరా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. రామసముద్రంలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు, శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి,దుర్గమ్మ, వాల్మీకి వీధిలో ఏర్పాటుచేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంతల పేటలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో భక్తులను కటాక్షించారు.గుంత య%శీ%బడి, కొండూరు, గంపనపల్లి గ్రామాలలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.తిరుమల రెడ్ల పల్లెలో వెలసి ఉన్న శ్రీ మారెమ్మ మాలయం నందు అమ్మవారిని విశేష పూల అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఆలయాల వద్ద రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్



రామసముద్రం. అక్టోబర్ 5 రాయల్ జర్నలిజ.మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మదనపల్లె సబ్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. 22 ఏ,ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. సంబంధిత వివరాలను తహసీల్దార్ నిర్మలా దేవి ని అడిగి తెలుసుకున్నారు. కమ్మవారిపల్లె కు చెందిన ఓ రైతు తనకు సంబంధించి సర్వేనంబర్ 101,/7 లో 1.36 సెంట్ భూమిలో 36 సెంట్లు అన్యాక్రాంతం అయ్యిందని సబ్ కలెక్టర్ పిర్యాదు చేసారు.

# వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయం అక్రమ కట్టడం అని సందర్శించారు ...

## పట్టణ నడిబొడ్డులో ఎన్జీవో అసోసియేషన్ వారు కడుతున్న అక్రమ కట్టడాన్ని సందర్శించగలరా?





రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 05 : అందరికి ఒకే చట్టం అమలు చేయాలని బాపట్ల వైయస్సార్ పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు జోగి రాజా డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాం లో నూతనంగా నిర్మించిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అక్రమ కట్టడం అని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ జూన్ నెల 26వ తారీఖున కొత్తగా నిర్మించిన బాపట్ల జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి ఈ బాపట్ల జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయము ఎటువంటి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా కట్టారని ఈ కట్టడం అనధికార కట్టడం అని నాడు ప్రకటించినారు. మా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అనాధికారిక కట్టడాలకు తావుండదని ప్రగల్భాలు పలుకుతూ ప్రకటన చ్జేసిన శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ కు నేడు బాపట్ల పట్టణ నడిబొడ్డున కోట్ల విలువ చేసే స్థలంలో బాపట్ల "ఎన్జీవోస్ అసోసియేషన్" వారు ఎటువంటి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా ఒక పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మిస్తు0టే అది శాసన సభ్యల వారికి కనిపించటంలేదా అని ప్రస్నించారు. తాను సమాచార హక్కు చట్టం ద్వారా బాపట్ల ఎన్జీవోస్ అసోసియేషన్ వారు కడుతున్న పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కు బాపట్ల మున్సిపల్ టౌన్ ప్లానింగ్ వారి అనుమతులు ఉన్నాయా అని కోరగా... జరుగుతున్న నిర్మాణానికి సంబందించి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ వారిని ఎటువంటి అనుమతులు కోరియ్యలేదని పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ వారు సమాదాన మిచ్చినట్లు గా ఆదారాలను బహిరంగంగా వేళ్ళడి చేశారు. నేడు ప్రతి పక్షం లో ఉన్న వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో నిర్మించిన వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ను కూటమి నాయకులతో కలసి ఆ నాడు సందర్శించిన విధంగా నేడు పట్టణ నడిబొడ్డులో నిర్మిస్తున్న ఎన్జీవో అసోసియేషన్ వారు నిర్మాణం చేస్తున్న ఈ అక్రమ కట్టడాన్ని కుడా దర్శించి అక్రమ కడ్డం అని నిర్దారణ చేసి చ్జేర్యాలు తీసుకుంటారా అని ప్రస్నిస్తూ... అందరికీ ఒకటే చట్టం వర్తింపచేయాలని సూచించారు.

# పేదవాడికి అందనంత ఎత్తులో కూరగాయల ధరలు

రాయల్ జర్నలిజం,రాజవొమ్మంగి, అక్టోబర్ 5 : అల్లూరి జిల్లా రాజవొమ్మంగి శనివారం నాడు జరుగు సంతలో చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు నిత్యవసర వస్తువులు మరియు కూరగాయలు కొనుక్కోవడం కోసం సంతకు వచ్చి వారానికి సరిపడే కూరగాయలను నిత్యవసర వస్తువులను తీసుకొని వెళతారు ప్రస్తుతానికి ప్రస్తుతానికి కూరగాయల ధరలు అమాంతం అందనంత ఎత్తులో ఉండడంతో సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు దిక్కుతోచని స్థితిలో కాలం వెళ్లదీస్తున్నారు ఉదయ అక్షరం మండల ప్రతినిధి కూరగాయల వ్యాపారస్తులను ఆరా తీయగా టమాటా, చిక్కుడు, అల్లం కిలో 100 రూపాయలు అమ్మ వలసి వస్తుందని అదేవిధంగా బంగాళాదుంప ఇతర కూరగాయలు కూడా భారీగా పెరిగాయని ఉదయ అక్షరం ప్రతినిధితో తెలిపారు అదేవిధంగా కూరగాయల కోసం సంతకు వచ్చిన వారిని ప్రశ్నించగా సంతకు 500 రూపాయలు తీసుకువస్తే ఉల్లిపాయలతో పాటు మూడు రకాల కూరగాయలు కూడా తీసుకు వెళ్ళలేకపోతున్నామని ఇదేవిధంగా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటితే సామాన్యులు బతకడం కష్టమని సంతకు వచ్చిన గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు మరి కొంతమందిని అడుగగా మండల కేంద్రాలలో రైతు బజార్లు ఏర్పాటు చేయడం వలన అటు రైతులకు కొనుగోలుదారులకు లాభం ఉంటుందని ప్రభుత్వం వీటి కోసం చర్యలు తీసుకోవాలని ఇతర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కోరారు ఏది ఏమైనాప్పటికీ సామాన్య పేద ప్రజలే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూరగాయల ధరలు తగ్గేటట్టు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# రాయచోటి నూతన ఎంపీడీవోగా వెంకటేశ



రాయల్ జర్నలిజం (రాయచోటి )అక్టోబర్ 5: అన్నమయ్య జిల్లా రాయచోటి నూతన ఎంపీడీవోగా వెంకటేశ్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఉద్యోగులు ఆయనకు శాలువాతో సన్మానించారు. గతంలో ఈయన కడప జిల్లా పులివెందుల నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా రాయచోటి ఎంపీడీవోగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ గతంలో పనిచేస్తున్న ఎంపీడీవో మల్ రెడ్డి ఓబులవారిపల్లి మండలం ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు

# నగదు చెల్లించుకుంటే క్రిమినల్ కేసులు తప్పవు

సీతానగరం : మండలంలోని వెదుళ్ళపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో గల్లంతైన నగదును వెంటనే చెల్లించాలని దలేనిపక్షంలో బాధ్యులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు పెడతామని డిస్టిక్ కో ఆపరేటర్ ఆఫీసర్ ఇంచార్జి డిఆర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. లక్షల రూపాయలు నగదు గల్లంతయిన విషయం తెలిసిందే ,బిసిఓ శ్రీరాములు నాయుడు డిసిఓ ఇన్చార్జి డిఆర్ జనార్ధన్ రెడ్డి, డీజీఎం మద్దిపాటి శ్రీధర్, ఏజీఎం ఏసుబాబు, డిసిసిబి జనరల్ మేనేజర్ ప్రవీణ్ ,ఆడిటర్లు సుధాకర్ ,చంద్రశేఖర్ ,పార్ట్ టైం పర్సనల్ ఇంచార్జ్ కృష్ణమోహన్ శుక్రవారం వెదురుపల్లి పిఏసిఎస్ ను సందర్శించారు.

# మూడవరోజు లక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరి దేవి

## అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక హెూమాలు నిర్వహించిన : ఉప్పశ్రీ వేణుగోపాల్ రెడ్డి దంపతులు

## నేడు రాత్రి 7 గంటలకు జబర్దస్త్ టీం చే కార్యక్రమంనిర్వహణ



రామసముద్రం అక్టోబర్ 5 రాయల్ జర్నలిజం: పుంగనూరు మండలం చదళ్ల గ్రామంలో దసరా ఉత్సవాలు నిర్వహించుకుంటున్న సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి శనివారం మహాలక్ష్మి అవతారంలో జై జ్వాలాయమాన అభయహస్తంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. తేజోమయి శాంతి స్వరూపిణి అయిన శ్రీ మహాలక్ష్మీదేవి దర్శనం తో ప్రజలు పులకితులయ్యారు. ఈ సందర్భంగాఆలయంలో శనివారం ఉదయం నుంచి సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి గణపతి పూజ, సోమ కుంభారాధన, వేదిక అర్చన, నిత్యాగ్ని సమర్పణ,గణపతి హెూమము, నవగ్రహ హెూమము, శ్రీదేవి మూలమంత్ర హెూమము, శ్రీ సూక్త హెూమము, దుర్గాసూక్త హెూమము, పూర్తిచేసి అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. ఎన్విఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి దంపతులు పూజలలో పాల్గొని పూజలను నిర్వహించి తరించారు.అమ్మవారిని వేలాదిగా దర్శించుకున్న భక్తులు సాక్షాత్తు లక్ష్మీదేవి దర్శనమిచ్చిందా అన్నంత సంబరంతో.సౌభాగ్య లక్ష్మీ రావమ్మా మాయమ్మ సౌభాగ్య లక్ష్మీ రావమ్మా అంటూ పాటలు పాడి తన్మయ మయ్యారు. ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు భాగంగా శనివారం రాత్రి టీవీ షో లో విశేషంగా రాణించిన మెజీషియన్. రామ్ అఖిల్ హైదరాబాద్ వారిచే మ్యాజిక్ షో నిర్వహించారు.ఈ షోని తిలకించేందుకు చుట్టుపక్క గ్రామ ప్రజలే కాకుండా భారీ సంఖ్యలో భక్తులు ప్రజలు తరలివచ్చారు.అమ్మవారిని దర్శించుకునేందుకు పుంగనూరు, మదనపల్లె ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.

**శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి**

చదళ్ళ గ్రామంలో గలసి ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మవారు. ఆదివారం శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనంది. ఉదయం అమ్మవారి ఆలయం నందు వేణుగోపాల్ రెడ్డి దంపతులుచే హెూమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని దర్శించుకుంటారు. జబర్దస్త్ టీం కెవ్వు కార్తీక్ వినోదిని గడ్డం నవీన్ వారిచే వినోద ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనుక భక్తులు ప్రజలు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఆలయ ఆవరణంలో ఉదయం 7 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిత్య అన్నదానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఎన్విఆర్ ట్రస్ట్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆదిత్య ఆపన్న హస్తం



బి. కొత్తకోట అక్టోబర్ 5. రాయల్ జర్నలిజం : విజయవాడలో సంభవించిన వరద బిభత్సానికి గురైన బాధితులకు అండగా నిలవాలని బి .కొత్తకోట ఆదిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యం స్పందించింది. శనివారం ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ ప్రసాద్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి వరద బాధితుల సహాయార్థం రూ 35,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా బి కొత్తకోట ఆదిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యం వరద బాధితులకు సహాయం అందించడం హర్షనీయమని అభినందించారు. ఈ ఆర్థిక సహకారానికి చేయూతనందించిన పుర ప్రజలకు, విద్యార్థులకు, అధ్యాపక బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# అబ్బవరం గ్రామంలో ఈ-పంట నమోదు వివరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం రాయచోటి,(అబ్బవరం)అక్టోబర్ 5: వ్యసాయ శాఖ అన్నమయ్య జిల్లా శనివారం మధ్యాహ్నం రాయచోటి మండలం, అబ్బవరం గ్రామంలో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ-పంట నమోదు వివరాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్బవరం గ్రామానికి చెందిన తరీగొండ శేషాద్రి సాగు చేసిన వేరుశనగ పంట నమోదు వివరాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశీలించారు. అనంతరం ఈ పంట గురించి ఆ గ్రామానికి చెందిన కొంతమంది రైతులతో మాట్లాడుతూ.... గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ప్రతి రైతు తమ పంటలను ఈ-పంట లో నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్ కు ఈ-పంట కార్యక్రమంపై వివిధ సూచనలను చేశారు. ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీలత, ఆ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# అయిదు లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ ఆదాయం పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జీఎస్టీ వసూళ్లపై ఆరా తీశారు.. జీఎస్టీ ఎగవేత జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ క్లెయిమ్‌ల విషయంలోనూ అధికారులు అలర్ట్‌గా ఉండాలన్న ముఖ్యమంత్రి.. గత ప్రభుత్వంలో ఎక్సైజ్, గనుల వంటి శాఖలను తమ సొంత ఆదాయాలను పెంచుకునేలా వ్యవహరించారని మండిపడ్డారు. ప్రజలకు ఇబ్బందుల్లేని పాలసీలతో అమలు చేస్తూనే.. ఆదాయం పెంచేలా చూడాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

**ఎంఎస్ఎంఈలపై దృష్టి**

ఆంధ్రప్రదేశ్‌లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం ద్వారా ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులను రాబట్టాలని కూటమి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. వాటి ఆధారంగా 2029 నాటికి ఐదు లక్షలకుపైగా ఉపాధి అవకాశాలను కల్పించాలని భావిస్తోంది. ఐదేళ్లలో తయారీ రంగంలో 22 లక్షల కొత్త యూనిట్లను తీసుకురావాలని భావిస్తోంది. దీనికి అనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కొత్తగా వంద ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేయడంతోపాటు 500లకు పైగా ఎంఎస్ఎంఈలను అంతర్జాతీయ మార్కెట్‌తో పోటీ పడేలా తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదించిన ముసాయిదా పాలసీ విధివిధానాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇందులో కొన్ని కీలక మార్పులను సూచించారు. తదనుగుణంగా మార్పులు చేశాక సీఎం మరోసారి సమీక్షించనున్నారు.

**'మేడిన్ ఆంధ్రా' బ్రాండ్**

'మేడిన్ ఆంధ్రా' పేరిట ఎంఎస్ఎంఈల ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాలకు సంబంధించిన కనీసం 500 ఎంఎస్ఎంఈలను గుర్తించి నిర్వాహకులకు అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలను కల్పించాలని భావిస్తోంది. దేశం నుంచి భారీ మొత్తంలో ఎగుమతులకు అవకాశాలున్న పది రంగాలను గుర్తించి వాటికి సంబంధించి ఎంఎస్ఎంఈల కోసం మార్గదర్శకాలను రూపొందించాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఉత్పత్తుల విక్రయాల ప్రదర్శనలు.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ-కామర్స్ ఎక్స్‌పోర్టుకు అనుసంధానం, బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్ వంటి అంశాల్లో సహకరించాలని భావిస్తోంది. గ్లోబల్‌ట్రేడ్ ఫెసిలిటేషన్ కల్పించేందుకు వీలుగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలలో మూడు కేంద్రాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# భారత్‌తో సంబంధాలు తెంచుకుంటూ...

## పాకిస్తాన్‌తో పెంచుకుంటున్న బంగ్లాదేశ్..



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ నెమ్మనెమ్మదిగా పాకిస్తాన్‌కి దగ్గరవుతోంది. ఇండియాతో సంబంధాలను తగ్గించుకునే ప్రయత్నం చేస్తోంది. ఎప్పుడైతే షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి దిగిపోయిందో అప్పటి నుంచి బంగ్లాదేశ్ వ్యాప్తంగా ఇస్లామిక్ మతోన్మాదులు చెలరేగిపోతున్నారు. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అయితే, నెమ్మదిగా యూనస్ ప్రభుత్వం పాకిస్తాన్‌తో సంబంధాలను పునరుద్ధరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ(యూఎన్‌జీఏ) మీటింగ్ సందర్భంగా ఇరువురు నేతలు భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య సంబంధాలపై చర్చించారు. ఇటీవల బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం తన విదేశాంగ విధానాన్ని మార్చుకునేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, బెల్జియం, పోర్చుగల్ రాయబారుల్ని వెనక్కి పిలిపించింది. ఇదే సమయంలో బంగ్లాదేశ్ నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూ పాకిస్తాన్‌తో వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు, దిగుమతి చేసుకున్న వస్తువుల్ని తప్పనిసరిగా ఫిజికల్ చెకింగ్స్ చేయాలనే నిబంధనని తొలగించింది. బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి పత్తి, నూలు, రసాయనాలు, గోధుమలు, ప్లాస్టిక్ పదార్థాలు, తోలుతో సహా అనేక రకాల ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటుంది. బియ్యం, పండ్లు, సర్జికల్ పరికరాలు, విద్యుత్ ఫ్యాన్ల కూడా దిగుమతి చేసుకునే వస్తువుల జాబితాలో ఉన్నాయి. ఆగస్టులో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ అక్కడి విద్యార్థులు చేసిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, ఇండియాకి పారిపోయి వచ్చారు. అప్పటి నుంచి ఇండియాలోనే ఆశ్రయం పొందుతున్నారు. షేక్ హసీనా దిగిపోయిన తర్వాత భారత్ నమ్మకమైన మిత్రురాలిని కోల్పోయినట్లైంది. ప్రస్తుతం బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు పెరిగాయి. మరోవైపు పాకిస్తాన్‌ని, జిన్నాని పొగుడుతూ పలువురు నాయకులు సభలు ఏర్పాటు చేస్తున్నారు. బంగ్లాదేశ్ భారత్‌తో ఏకంగా 4000 కి.మీ పైగా భూభాగాన్ని పంచుకుంటోంది. పాకిస్తాన్‌తో దాని స్నేహం భారత్‌కి కొత్త తలనొప్పుల్ని తెచ్చే అవకాశం కనిపిస్తోంది.

# హేమావతి హింజేరు సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ ఆర్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



అమరాపురం రాయల్ జర్నలిజం అక్టోబర్ 05: మండల పరిధిలోని హేమావతి గ్రామపంచాయతీ నందు ఎంతో పురాతన ప్రసిద్ధిగాంచిన నోళ్లంబ మహారాజ్ రాజుల పరిపాలన యందు ఇప్పటికీ మానవ రూపంలో ప్రసిద్ధిగాంచిన శివాలయంగా పేరుగాంచిన మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హేమావతి గ్రామం నందు శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి నీ తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి దర్శించుకున్నారు. వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర కర్ణాటక మరియు అధిక సంఖ్యలో తమిళనాడు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపలో పాల్గొంటున్నారని, మానవ రూపంలో ఉండే విగ్రహాన్ని దర్శించుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అందులో భాగంగానే బస్టాండ్ ఆవరణం నందు సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుండుమల తిప్పేస్వామి హాజరు కావడం స్థానిక నాయకుల్లో ఉత్సాహాన్ని నింపిందని స్థానికులు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఇది ఉదాహరణంగా తీసుకువచ్చని స్థానిక నాయకులు, మండల కన్వీనర్ గణేష్, కుమారస్వామి, తిప్పా జప్పా, జయకుమార్, శివకుమార్, కృష్ణమూర్తి తదితరులు తెలియజేశారు.

# యుద్ధ సమయంలో రూ.26 వేలు పెరిగిన బంగారం ధర.. కారణం ఏంటంటే..



న్యూఢిల్లీ : యుద్ధం ఏ దేశానికీ మంచిది కాదు. యుద్ధంలో ఎవరు గెలిచినా రెండు దేశాలు నష్టపోవాల్సి వస్తుంది. నిజానికి ఒక యుద్ధం కోసం ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కూడా భారీ మూల్యం చెల్లించవలసి ఉంటుంది. ఈ సమయంలో బంగారం ధరలు ఆకాశాన్ని తాకడం ప్రారంభిస్తాయి. బంగారాన్ని ఎల్లప్పుడూ ఎమర్జెన్సీకి తోడుగా పరిగణిస్తారు. అలాంటిదే మరోసారి కనిపిస్తోంది. ఇజ్రాయెల్-ఇరాన్ టెన్షన్ మధ్య ఒక్క రోజులో బంగారం ధర రూ.1500 పెరిగింది. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదు. యుద్ధం సమయంలో బంగారం ధరలు ఎందుకు పెరుగుతాయో నిపుణుల నుంచి తెలుసుకుందాం. చారిత్రక డేటాను పరిశీలిస్తే, ప్రపంచం యుద్ధ వాతావరణం చూసినప్పుడల్లా బంగారం ధరలు వేగంగా పెరిగాయని గమనించవచ్చు. అది రష్యా-ఉక్రెయిన్ యుద్ధం లేదా ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం, ప్రస్తుత ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం. బంగారం ధరలు ఎప్పుడూ పెరుగుతూనే ఉన్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత బంగారం ధర రూ.26,000 పెరిగింది.

**రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో బంగారం ధర 4900 రూపాయలు**

సుదీర్ఘ యుద్ధంలో చిక్కుకున్న కోవిడ్ శకం నుండి ప్రపంచం ఇంకా బయటపడలేదు. ఫిబ్రవరి 24, 2022 న, రష్యా మొదటిసారి ఉక్రెయిన్‌పై దాడి చేసింది. ఆ తర్వాత బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఫిబ్రవరి 23, 2022న, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధర పది గ్రాములకు రూ. 50,379గా ఉంది. ఇది సంవత్సరం చివరి నాటికి పది గ్రాములకు రూ.55,270కి చేరుకుంది. అంటే ఈ కాలంలో బంగారం ధరల్లో దాదాపు రూ.4900 పెరుగుదల కనిపించింది. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి సమయంలో బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. ఆ తర్వాత జూన్ 6న రష్యాపై ఉక్రెయిన్ ప్రతీకారం తీర్చుకోవడంతో బంగారం ధరలు మరోసారి పెరిగాయి. ఫిబ్రవరి 24 నుంచి ఇప్పటి వరకు బంగారం ధరల్లో రూ.25,871 పెరుగుదల కనిపించింది. బంగారం ఇన్వెస్టర్లు అప్పటి నుంచి 51 శాతానికి పైగా లాభం పొందారు.

**ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం కారణంగా రూ.6,332 పెంపు**

ఇప్పుడు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వంతు వచ్చింది. అక్టోబర్ 7, 2023న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఆ రోజు శనివారం, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ మార్కెట్ మూసివేశారు. అక్టోబర్ 6న మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ.56,871గా ఉంది. అక్టోబర్ 9న మార్కెట్ ప్రారంభం కాగానే బంగారం ధరలు ఒక్కసారిగా రూ.57,500 స్థాయికి చేరుకున్నాయి. ఏడాది చివరి ట్రేడింగ్ రోజున బంగారం ధర 10 గ్రాములకు రూ.63,203కి చేరింది. అంటే దాదాపు 3 నెలల్లోనే బంగారం ధరల్లో రూ.6,332 అంటే 11 శాతం పెరుగుదల నమోదైంది.

**ఇజ్రాయెల్-లెబనాన్ బంగారం ధర రూ.4200 పెరిగింది**

మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తత ఇంకా ముగియలేదు. 2024 సంవత్సరం 10వ నెల ప్రారంభమైంది. ఇజ్రాయెల్-లెబనాన్ తర్వాత ఇప్పుడు ఇరాన్‌తో ప్రారంభించింది. అయితే, 2024 సంవత్సరంలో బంగారం పెరగడానికి ప్రధాన కారణాలు సెంట్రల్ బ్యాంకులు కొనుగోలు చేయడం, గోల్డ్ ఇటిఎఫ్‌లలో పెట్టుబడులు పెట్టడం. దీని ప్రభావం బంగారం ధరలపై కూడా కనిపించింది. ప్రస్తుత సంవత్సరం గురించి మనం మాట్లాడుకుంటే, బంగారం ధరలలో సుమారు 21 శాతం పెరుగుదల కనిపించింది. అంటే రూ.13 వేలకు పైగా పెరిగింది. గత ఒక నెలలో ఇజ్రాయెల్‌తో మధ్యప్రాచ్య సంబంధాలు క్షీణించాయి. ఈ క్రమంలో పది గ్రాముల బంగారం ధర రూ.72,071 ఉండగా, నెల రోజుల్లో రూ.76,250కి పెరిగింది. అంటే గత నెలలో దాదాపు 4200 పెరుగుదల కనిపించింది. ప్రస్తుతం అక్టోబర్ 5వ తేదీన రూ.77,680 ఉంది. ఏది ఏమైనప్పటికీ, యుద్ధ సమయంలో బంగారం ఖచ్చితమైన రేటును అంచనా వేయడం సవాలుగా ఉంటుంది. ఎందుకంటే ఇది సంఘర్షణ నిర్దిష్ట పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఇది ప్రపంచ ఆర్థిక మార్కెట్లను ఎలా ప్రభావితం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో, పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తులను వెతుకుతున్నందున బంగారం ధర గణనీయంగా పెరగవచ్చు. ఇతర సందర్భాల్లో ప్రతి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు లేదా పెరిగిన రిస్క్ విరక్తి వంటి ఇతర అంశాలు అమలులోకి వస్తే పెరగకపోవచ్చు.

**నిపుణులు ఏమంటున్నారంటే..**

హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీ కమోడిటీ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా టీవీ9 హిందితో మాట్లాడుతూ.. సాంప్రదాయ పెట్టుబడులకు బంగారం ఎల్లప్పుడూ అత్యంత విశ్వసనీయ భాగస్వామిగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో యుద్ధ సమయంలో పెట్టుబడిదారులు వారు విశ్వసించగల పెట్టుబడి కోసం చూస్తారు. గణాంకాల ప్రకారం, యుద్ధ సమయంలో స్టాక్ మార్కెట్ పడిపోతుంది. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ సమయంలో కూడా అలాంటిదే జరిగింది. ఈ సమయంలో కూడా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు క్షీణిస్తున్నప్పటికీ బంగారం కొత్త రికార్డులను సృష్టిస్తోంది. మనం అక్టోబర్ 3 గురించి మాట్లాడినట్లయితే, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం కారణంగా భారత స్టాక్ మార్కెట్‌లో భారీ క్షీణత నమోదైంది. సెన్సెక్స్ 1700 పాయింట్లకు పైగా పతనంతో ముగిసింది. మరోవైపు అక్టోబర్ 3న బంగారం ధర ఒక్కరోజులో రూ.1500కు పైగా పెరిగింది.

# మస్క్ పొరపాటు.. తప్పుడు ఖాతాకు రూ.43కోట్లు బదిలీ..!



బ్రెజిల్: తప్పుడు సమాచారం వ్యాప్తి విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్ బ్రెజిల్ కోర్టు విధించిన జరిమానాను చెల్లించారు. అయితే (ఎక్స్) పొరపాటుగా 5.2 మిలియన్ల (రూ.43 కోట్లు) డబ్బును తప్పుడు ఖాతాలోకి బదిలీ చేసింది. ఈవిషయాన్ని న్యాయమూర్తి మోరేస్ వెల్లడించారు. "ఎక్స్ జరిమానా మొత్తాన్ని చెల్లించింది. అయితే కోర్టు ఆర్డర్‌పై ఉన్న ఖాతాకు కాకుండా మరొక ఖాతాకు డబ్బు చెల్లించింది. ఆ నిధులను వెంటనే కోర్టు ఖాతాలోకి మళ్లించమని అధికారులను ఆదేశించాం" అని పేర్కొన్నారు. కాగా బ్రెజిల్‌లో ఎక్స్‌పై నిషేధం కొనసాగుతోంది. బ్రెజిల్‌లో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్న పలు ఎక్స్ ఖాతాలను తొలగించాలని గతంలో అక్కడి సుప్రీంకోర్టు న్యాయమూర్తి అలెగ్జాండర్ డె మోరాసే ఆదేశించారు. దీంతో అక్కడ సామాజిక మాధ్యమం ఎక్స్ సేవలు నిలిచిపోయాయి. అక్కడి న్యాయస్థానం తీరుపై ఎక్స్ యజమాని ఎలాన్‌మస్క్ స్పందిస్తూ.. "వాక్‌స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి పునాది. ప్రజామోదంతో ఎన్నిక కాని న్యాయమూర్తి.. ఈ పునాదిని రాజకీయ లబ్ధి కోసం నాశనం చేస్తున్నాడు" అని పేర్కొన్నాడు. దుష్ప్రచారం నెపంతో ఖాతాలను బ్లాక్ చేసేందుకు ఆదేశిస్తున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఆయన ప్రజాభీష్టాన్ని విస్మరిస్తున్నారన్నారు. దీనివల్ల బ్రెజిల్ నుంచి వస్తున్న ఆదాయం మొత్తం పోతుందని.. ఫలితంగా అక్కడ కార్యకలాపాలను మూసివేయాల్సి ఉంటుందన్నారు. అయినప్పటికీ తాము చింతించడం లేదని చెప్పారు. లాభాల కంటే తమకు సిద్ధాంతాలే ముఖ్యమని వ్యాఖ్యానించారు. దీంతో వారిరువురి మధ్య వాగ్వాదం చెలరేగింది. మస్క్ న్యాయమూర్తిని ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తీవ్రంగా పరిగణించిన న్యాయమూర్తి.. తప్పుడు సమాచార వ్యాప్తిపై జరుగుతున్న విచారణలో మస్క్‌ను కూడా చేర్చారు. కోర్టు కార్యకలాపాలకు అడ్డు తగులుతున్నారని.. తీర్పులకు వక్రభాష్యం చెబుతున్నారని పేర్కొన్నారు. అందుకు ఎక్స్‌ను ఆయుధంగా వాడుకుంటున్నారన్నారు. తద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న కొంతమంది వ్యక్తులకు ఆయన మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఈనేపథ్యంలో కోర్టు ఆయనకు 5.2 మిలియన్ల(రూ.43 కోట్లు) జరిమానా విధించింది.

# ఇజ్రాయెల్‌కు షాక్ ఇచ్చిన ముస్లిం దేశాలు!.. యుద్ధం జరిగితే ఎవరికి మద్దతివ్వాలనే దానిపై నిర్ణయం



న్యూఢిల్లీ : హిజ్బుల్లా, ఇరాన్‌తో విభేదాల మధ్య అరబ్ దేశాలు ఇప్పుడు ఇజ్రాయెల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలాయి. టెహ్రాన్, ఇజ్రాయెల్ మధ్య వివాదంలో తాము తటస్థంగా ఉంటామని ఇరాన్‌కు భరోసా ఇవ్వడానికి అరబ్ దేశాలు ఈ వారం దోహాలో సమావేశమయ్యాయి. ఈ ప్రాంతంలో వివాదాలు పెరగడం వల్ల తమ చమురు కేంద్రాలకు ముప్పు వాటిల్లుతుందని అరబ్ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇది ఇజ్రాయెల్‌కు దెబ్బగా పరిగణించబడుతోంది, ఎందుకంటే ఏప్రిల్‌లో ఇరాన్ దాడి సమయంలో అరబ్ దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇచ్చాయి.

**ఇజ్రాయెల్‌పై ఇరాన్ అతిపెద్ద దాడి**

ఖతార్ నిర్వహించిన ఆసియా దేశాల సమావేశంలో పాల్గొన్న గల్ఫ్ అరబ్ దేశాలు, ఇరాన్ మంత్రులు ఉద్రిక్తతను తగ్గించడంపై పరస్పర చర్చలను కేంద్రీకరించినట్లు పలు వర్గాలు తెలిపాయి. ఈ వారం మంగళవారం (అక్టోబర్ 1) ఇరాన్ ఇప్పటివరకు ఇజ్రాయెల్‌పై అతిపెద్ద దాడి చేపట్టింది. గాజా, లెబనాన్‌లలో హమాస్, హిజ్బుల్లా సీనియర్ నాయకులను చంపినందుకు ప్రతీకారంగా ఈ దాడిని చేపట్టినట్లు ఇరాన్ అభివర్ణించింది. శుక్రవారం, అక్టోబర్ 4, ఇరాన్ యొక్క సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తన ప్రసంగంలో ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడిని 'అత్యల్ప శిక్ష'గా అభివర్ణించారు.

**ఇజ్రాయెల్ ప్రతీకార బెదిరింపు**

అయితే, తమ దాడి ముగిసిందని, అయితే ఇజ్రాయెల్ ఏదైనా రెచ్చగొట్టే చర్య తీసుకుంటే అది మళ్లీ లక్ష్యంగా ఉంటుందని టెహ్రాన్ పేర్కొంది. అదే సమయంలో, ఇరాన్ దాడికి ధీటుగా సమాధానం ఇస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ప్రతీకారంగా ఇరాన్‌లోని చమురు ఉత్పత్తి కేంద్రాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకోవచ్చని యూఎస్ మీడియా నివేదికలు చెబుతున్నాయి.

# మహారాష్ట్రలో ప్రధాని మోడీ పర్యటన.. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల



న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈరోజు (శనివారం) ప్రధానమంత్రి మహారాష్ట్రలో ఒకరోజు పర్యటనకు రానున్నారు. ఈ మహారాష్ట్ర పర్యటనలో వాషిం నుంచి ముంబై, థానే వరకు దాదాపు రూ.56 వేల 100 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. వాషిమ్‌లో వ్యవసాయం, పశుసంవర్ధక రంగం పురోగతికి రూ. 23 వేల 300 కోట్లు, థానేలో పట్టణ అభివృద్ధికి రూ. 32 వేల 800 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. దాదాపు 9.4 కోట్ల మంది రైతుల ఖాతాల్లో 20 వేల కోట్ల రూపాయల ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 18వ విడతను కూడా ప్రధానమంత్రి విడుదల చేస్తారు. వ్యవసాయం, పశుసంవర్ధక రంగానికి సంబంధించి దాదాపు రూ.23 వేల 300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను వాషిమ్‌లో ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. సాయంత్రం 4 గంటలకు థానేలో రూ.32,800 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు. ఆరే JVLR నుండి BKC వరకు ముంబై మెట్రో లైన్ 3 ఫేజ్ 1 సెక్షన్ ప్రారంభోత్సవం కూడా ఇందులో ఉంది. దాదాపు రూ.12 వేల 200 కోట్లతో థానే ఇంటిగ్రల్ రింగ్ మెట్రో రైలు ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 18వ విడత విడుదల కానుంది. దీంతో పాటు 5వ విడత 'షేత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన'ను కూడా ప్రధాన మంత్రి విడుదల చేయనున్నారు. దీని కింద సుమారు రూ.2000 కోట్లు పంపిణీ చేయనున్నారు. అగ్రికల్చరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద సుమారు రూ.1920 కోట్ల విలువైన 7500 ప్రాజెక్టులను అంకితం చేయనున్నారు. 1300 కోట్ల రూపాయల టర్నోవర్‌తో 9200 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను (ఎఫ్‌పిఓ) ప్రధాని మోదీ దేశానికి అంకితం చేయనున్నారు. బంజారా కమ్యూనిటీ యొక్క గొప్ప వారసత్వానికి చిహ్నంగా ఉన్న బంజారా హెరిటేజ్ మ్యూజియాన్ని కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పాకిస్థాన్ వెళ్లనున్న జైశంకర్: ఎందుకంటే?

న్యూఢిల్లీ: భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబర్ 15-16 తేదీల్లో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరగనున్న వార్షిక షాంఘై సహకార సంఘం సమావేశానికి భారత్ తరపున జైశంకర్ హాజరుకానున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. ఈసారి ఎస్‌సీఓ సదస్సుకు ఆతిథ్యం ఇస్తోన్న పాకిస్థాన్ నుంచి ఆహ్వానం అందినట్లు ఆగస్టు 30న కేంద్ర ప్రభుత్వం ధృవీకరించింది. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎస్‌సీవో సభ్య దేశాలకు చెందిన ప్రతినిధులు ఆయా దేశాల మధ్య ఆర్థిక, సామాజిక-సాంస్కృతిక, మానవతా సహకారంపై దృష్టి సారించనున్నారు. ఇంకా, పలు రౌండ్లలో సీనియర్ అధికారుల సమావేశాలు జరగనున్నాయి. దాదాపు పదేళ్ల తర్వాత భారత విదేశాంగ శాఖ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటిస్తుండటం గమనార్హం. జైశంకర్ విదేశాంగ మంత్రి హోదాలో తొలిసారి ఇస్లామాబాద్ వెళ్లనున్నారు. పాకిస్థాన్ లో జరుగుతున్న ఈ సమావేశానికి వెళ్లాలా? వద్దా అనే తర్జనాభర్జనల అనంతరం చివరకు హాజరు కావాలని భారత్ నిర్ణయించింది. దీంతో పాకిస్థాన్‌లో జరగనున్న ఎస్‌సీఓ సమావేశానికి




జైశంకర్ హాజరవుతున్నట్లు విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. కాగా, 2001లో షాంఘైలో జరిగిన శిఖరాగ్ర సదస్సులో %బాజూ% ఏర్పాటైంది. మొదట ఇందులో రష్యా, చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజకిస్థాన్, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ లు సభ్యదేశాలుగా ఉన్నాయి. ఆ తర్వాత 2017లో భారత్, పాకిస్థాన్ లు శాశ్వత సభ్యత్వం పొందాయి. గత సంవత్సరం భారత్ ఆతిథ్యం వర్చువల్ గా ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఇరాన్ శాశ్వత సభ్య దేశంగా చేరింది.

# కేంద్రం శుభవార్త... ఏపీలో కొత్త రైల్వే లైన్, 9 స్టేషన్లు

అమరావతి : కేంద్రంలో, రాష్ట్రంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) ప్రభుత్వాలే ఉండటంతో ఏపీ అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వ ముఖ్యులను కలిసి రాష్ట్రానికి అవసరమైన నిధులను సమీకరిస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో మరో కొత్త రైల్వే లైను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రేపో మాపో పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఏపీ రాజధాని అమరావతిని దేశంలోని అన్ని ప్రాంతాలతో అనుసంధానం చేయాలంటే రైల్వే లైను తప్పనిసరి అని భావిస్తోంది. అందుకనుగుణంగా కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా అక్కడి నుంచి సానుకూల స్పందన వచ్చింది. కృష్ణా జిల్లాలోని ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వేలైనుకు సంబంధించి ఇప్పటికే సర్వే పూర్తయింది. మొత్తం 57 కిలోమీటర్ల మేర బ్రాడ్ గేజ్ లైను నిర్మిస్తారు. ముందుగా సింగిల్ లైన్ నిర్మిస్తామని రైల్వేశాఖ అంటుండగా, ఒకేసారి డబుల్ లైన్ నిర్మించాలని చంద్రబాబు పట్టుబడుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం భూసేకరణ చేయబోతున్నారు. నోటిఫికేషన్ కూడా విడుదలైంది. ఈ మార్గంలో మొత్తం కొత్తగా 9 రైల్వేస్టేషన్లు వస్తాయి. పెద్దాపురం, చిన్నరావులపాలెం, గొట్టిముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావురు స్టేషన్లు ఉంటాయి. అమరావతి ప్రధాన స్టేషన్ గా అభివృద్ధి చేస్తారు. నంబూరు దగ్గర విజయవాడవైపు, గుంటూరువైపు లైను కలుస్తుంది. రాష్ట్రంలో ఉన్న పెండింగ్ రైల్వే



ప్రాజెక్టులపై చర్చించేందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఏపీకి చెందిన ఎంపీలతో సమావేశమయ్యాయి. తర్వాత మీడియాలో సమావేశంలో జీఎం పలు వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 73 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించడంతోపాటు విజయవాడ రైల్వే స్టేషన్ ను ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతేడాది కొత్తగా 36 కొత్త రైళ్లను ప్రవేశపెట్టగా అందులో ఆరు వందేభారత్ రైళ్లు ఉన్నాయని జీఎం అన్నారు. అమరావతి రైల్వే లైను నిర్మాణంలో భాగంగా కొత్తపేట-వడ్డమాను మధ్య కృష్ణా నదిపై మూడు కిలోమీటర్ల వంతె నిర్మించబోతున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2600 కోట్లు అని చెప్పారు.

# జగన్‌కు మరో షాక్.. కడప జిల్లా పేరు మార్పు..?




అమరావతి : గత ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గర నుంచి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌కు వరుస షాకులు తగులుతున్నాయి. నేతలు వరుస పెట్టి పార్టీకి రాజీనామా చేస్తున్నారు. మరోవైపు కీలక నేతలను ప్రభుత్వం కేసులతో ఇబ్బంది పెడుతోంది. ఇవన్నీ చాలవన్నట్టు ప్రకాశం బ్యారేజీ దగ్గర బోట్ల కేసు, శ్రీవారి లడ్డూ కల్తీ వివాదంతో వైసీపీ అధినేత ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇటువంటి తరుణంలో జగన్‌కు మరో షాక్ ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రెడీ అవుతోంది. వైఎస్సార్ జిల్లా పేరును మార్చడానికి రంగం సిద్ధమవుతోంది. ఈక్రమంలోనే బీజేపీ మంత్రి సత్యకుమార్ సీఎం చంద్రబాబు ముందుకు కీలక ప్రతిపాదన తీసుకువచ్చారు. వైఎస్సార్ పేరును తొలగించి కడప జిల్లాగా మార్చాలని మంత్రి సత్యకుమార్ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ లేఖలో కడప జిల్లా ప్రాముఖ్యతతో పాటు, జగన్ తీరుపై విమర్శలు గుప్పించారు. కలియుగదైవం వేంకటేశ్వరుడి సన్నిధికి చేరడానికి తొలిగడప కడప. కడప పేరుకు ఒక చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉన్నాయి. వీటి పట్ల కనీస అవగాహన లేని మాజీ సీఎం జగన్ పేర్ల పిచ్చితో జిల్లా పేరును 'వైఎస్సార్' జిల్లాగా మార్చడం తప్పు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుని కడప జిల్లా ప్రజల మనోభావాల మేరకు జిల్లా పేరుని గెజిట్ లో మార్పులు చేసి గతంలో జరిగిన తప్పును సరిదిద్దాల్సిందిగా కోరాను. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కడప జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నది ఎవ్వరూ కాదనలేని సత్యం. కాబట్టి కడప చారిత్రక నేపథ్యాన్ని, డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నేడు వైయస్సార్ జిల్లాగా పిలవబడుతున్న ఈ జిల్లాను "వైఎస్సార్ కడప" జిల్లాగా మార్చవలెనని మనవి చేసుకుంటున్నాను.'' అని లేఖలో ప్రస్తావించారు. అయితే మంత్రి సత్యకుమార్ తీరును వైసీపీ తప్పుపడుతోంది. కడప జిల్లాను వైఎస్సార్ జిల్లాగా మార్చింది తాము కాదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని మంత్రి సత్యకుమార్‌కు వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. వైఎస్సార్ మరణం తర్వాత ఆయన సేవలకు ప్రతీకగా కడప జిల్లాకు వైఎస్సార్ పేరు పెట్టడం జరిగిందని , అది తాము తీసుకున్న నిర్ణయం కాదని వైసీపీ నేతలు చెబుతున్నారు. 2014-2019 వరకు మీ ప్రభుత్వమే అధికారంలో ఉందని, అప్పుడు మార్చని పేరు ఇప్పుడెందుకు మార్చాలని అడుగుతున్నారంటూ వైసీపీ నేతలు మంత్రి సత్యకుమార్‌ను ప్రశ్నిస్తున్నారు.

# తెలంగాణ రాజకీయాల్లోకి జగన్‌ను లాగిన కేటీఆర్ పార్టీ



హైదరాబాద్ : వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ తెలంగాణ రాజకీయాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. 2014 ఎన్నికల తర్వాత జగన్ తన పార్టీని కేవలం ఏపీకే పరిమితం చేశారు. అయినప్పటికీ ఆయనపై తెలంగాణ రాజకీయ నాయకులు ఏదో సమయంలో స్పందిస్తూనే ఉంటున్నారు. ఏపీ రాజకీయాలకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలంగాణ రాజకీయాలు సాగుతున్నాయి. సమంత-నాగ చైతన్య విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన కామెంట్స్ రాష్ట్ర రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. ఇటువంటి తరుణంలో జగన్‌ను తెలంగాణ రాజకీయాల్లో లాగింది బీఆర్ఎస్ పార్టీ. బీఆర్ఎస్ నాయకుడు బాల్కసుమన్ తెలంగాణ రాజకీయాల గురించి మాట్లాడుతూ జగన్ గురించి ప్రస్తావించారు. జగన్ పరిపాలనలో ఆయనకు విధేయులుగా పనిచేసిన ఐపీఎస్ అధికారుల పరిస్థితి ఇప్పుడు ఏమైందో తెలుసుకోండంటూ తెలంగాణ ఐపీఎస్ అధికారులను ఆయన హెచ్చరించారు. జగన్ హయంలో ఆనాడు అత్యుత్సాహం ప్రదర్శించిన ఐపీఎస్‌లు ఇప్పుడు చంద్రబాబు పాలనలో ఇంటికి వెళ్లిపోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలంగాణ అధికారులను బాల్కసుమన్ హెచ్చరించారు. జగన్ హయాంలో చేసిన తప్పులకు ముగ్గురు ఐపీఎస్ అధికారులు మూల్యం చెల్లించుకుంటున్నారని బాల్కసుమన్ చెప్పుకొచ్చారు. జగన్ అడుగులకు మడుగులు అద్దిన ఐపీఎస్ అధికారులు ఇప్పుడు ఏం చేస్తున్నారో తెలుసుకోండి. చంద్రబాబు వచ్చాక ఇంటికి వెళ్లారని.. మరికొందరు కేసులు ఎదుర్కొంటున్నారని సుమన్ చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి కనుసన్నల్లో కొందరు ఐపీఎస్‌లు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని బాల్కసుమన్ మండిపడ్డారు. కొందరు అధికారులు సీఎం రేవంత్ రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్నారు. ఈ కేసులో సుప్రీంకోర్టు వరకు కూడా వెళ్తామని తేల్చి చెప్పారు. తెలంగాణ పోలీసులకు స్వామిభక్తి ఎక్కువైంది. సీఎం రేవంత్ రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్నారు. ఇలాంటి అధికారులపై తాము అధికారంలోకి రాగానే చర్యలు తీసుకుంటామని బాల్కసుమన్ హెచ్చరించారు.

# కిలో టమోటా రూ 100 - ఇంకా పెరిగేనా, ఎప్పటి వరకు..!

అమరావతి : టమోటా ధరలు మరోసారి పెరిగాయి. ఏకంగా కిలో టమోటా ధర రూ 100 వరకు చేరింది. తెలుగు రాష్ట్రాల్లో వారం రోజుల వ్యవధిలోనే టమోటా ధరలు ఒక్కసారిగా పెరిగాయి. రెండు రోజులగా ధరలను వ్యాపారులు భారీగా పెంచేసారు. ప్రస్తుతం హోల్?సేల్? వ్యాపారులు కిలో టమాట రూ.80కి విక్రయిస్తుంటే, రిటైల్ వ్యాపారులు రూ.100కు విక్రయిస్తున్నారు.

**కిలో టమోటా రూ 100 :** టమోటా ధరలు మళ్లీ కొండెక్కాయి. రోజుల క్రితం వరకు కిలో రూ.80 పలకగా తాజాగా రూ.100కు చేరింది. కొద్ది నెలల క్రితం టమోటా ధరలు వినియోగదారులకు చుక్కలు చూపించాయి. క్రమేణా తగ్గుతూ వచ్చాయి. ఇప్పుడు పండుగ సమయంలో తిరిగి టమోటా ధరలు తిరిగి ఆకాశాన్ని తాకుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని టమోటా మార్కెట్ లో కొద్ది రోజులుగా టమోటా రాక తగ్గింది. పొరుగు రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. తెలంగాణ, ఏపీలోని బహిరంగా మార్కెట్లలో టమోటా ధరలు కిలో రూ 100 వరకు ఉండటంతో అమ్మకాలు పూర్తిగా తగ్గాయి.

**తగ్గిన ఉత్పత్తి :** తాజాగా కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బ తిని ఉత్పత్తి తగ్గిందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కల్యాణదుర్గం, మదనపల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చే టమాట దిగుబడ తగ్గిపోయింది. ఇటీవల వరదలకు తోటలూ దెబ్బ తినడంతో అక్కడి హోల్‌సేల్ వ్యాపారులు ధరను ఒక్కసారిగా పెంచేశారు. ఏపీలో 22 కిలోల బాక్స్‌కు రూ.1,550 (కిలో రూ.70) చొప్పున విక్రయిస్తున్నారు. కాగా,, రవాణా, ఇతర ఖర్చులతో కలిపి



ఇక్కడి మార్కెట్‌లో హోల్‌సేల్‌గా రూ.80కు అమ్మకాలు జరుగుతున్నాయి. రిటైల్ మార్కెట్ లో రూ 100 వరకు ధర పలుకుతోంది.

**పైపైకి ధరలు :** మరో వైపు నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయి. పప్పులు, నూనెల ధరలు పెరగటంతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. కేజీ నువ్వులు రూ.180కు చేరింది. చక్కెర రూ.41, రవ్వ- రూ.42, గోధుమపిండి రూ.40 పలుకుతోంది. కూరగాయల ధరలూ మండుతున్నాయి. దీంతో, దసరా పెద్ద పండుగా జరుపుకునే వారికి నిత్యావసరాల ధరలు చుక్కలను చూపిస్తున్నాయి. ప్రభుత్వం ధరల నియంత్రణ దిశగా చర్యలు కనిపించటం లేదు. టమోటా దిగుబడి పైన ప్రభుత్వం ఆలోచన చేస్తే ధర నియంత్రణలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. అయితే, పండుగ లోగా ధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపారులు చెబుతున్నారు.

# కొండా సురేఖకు రేవంత్‌రెడ్డి షాక్... ఇద్దరు గన్‌మెన్ల తొలగింపు

హైదరాబాద్ : తెలంగాణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అక్కినేని నాగార్జున కుటుంబంపై, సమంతపై చేసిన వ్యాఖ్యలు ఎంతో వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇవి దుమారం సృష్టించాయి. తెలుగు సినీ పరిశ్రమ యావత్తూ కొండా సురేఖపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఒకరకంగా ఆమెపై యుద్ధం ప్రకటించిందని చెప్పొచ్చు. సమంతకు క్షమాపణలు చెబుతూ కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంది. అయినప్పటికీ ఆమెపై సినీరంగం నుంచి మాత్రం విమర్శలు ఆగడంలేదు.

**నవీన్ రాజ్ పై ఆరోపణలు**

ఇటువంటి తరుణంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రికి షాక్ ఇచ్చారు. కొండా సురేఖ దంపతులకు ప్రధాన అనుచరుడుగా ఉన్న నవీన్ రాజ్ కు ప్రభుత్వం కేటాయించిన ఇద్దరు గన్ మెన్లను వెనక్కి తీసుకుంది. నవీన్ రాజ్ పై కొంతకాలం తీవ్రస్థాయిలో ఆరోపణలు వస్తున్నాయి. వరంగల్ జిల్లాలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మంత్రి పేరు చెప్పి పెత్తనం చేస్తున్నారని, పోలీసుల అధికారులను అసలు లెక్కచేయడంలేదని, అందరినీ బెదిరిస్తున్నారంటూ చాలాకాలం నుంచి ఆరోపణలు వస్తున్నాయి.

**సురేఖ చేసిన వ్యాఖ్యలే కారణమా?**

దీంతో వరంగల్ పోలీసులు తాగాజా నవీన్ రాజ్ కు కేటాయించిన ఇద్దరు గన్ మెన్లను వీఆర్ కు అటాట్ చేశారు. ఈమేరకు వరంగల్ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు. గత



కొంతకాలం నుంచి నవీన్ రాజ్ పై ఆరోపణలు వస్తున్నపటికీ ఇప్పటివరకు స్పందించిన ప్రభుత్వం, పోలీసులు ఇప్పుడు స్పందించి గన్ మెన్లను తొలగించారంటే అందుకు కారణం తాజాగా మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమె చేసిన విమర్శల నేపథ్యంలో మద్దతివ్వడానికి కాంగ్రెస్ పార్టీ నేతలెవరూ ముందుకు రావడంలేదు. కాకపోతే ఈ వివాదాన్ని ఇంతటితో వదిలేయాలంటూ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాత్రం సినీ పరిశ్రమకు విజ్ఞప్తి చేశారు. నవీన్ రాజ్ విషయం రేవంత్ రెడ్డికి తెలుసా? ఆయనకు మంత్రులపై, పోలీసులపై నియంత్రణ ఉందా? అంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు మండిపడుతున్నారు.

# చంద్రబాబుకు, విజయవాడకు తియ్యటివార్త చెప్పిన నరేంద్రమోడీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లోని కీలకమైన తొమ్మిది రహదారుల ప్రాజెక్టులను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 2024-25 వార్షిక ప్రణాళికలో చేర్చింది. వీటికి రూ.12,029 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో భాగంగా విజయవాడ రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు ఏడు కిలోమీటర్ల మేర ఇన్నోవేటివ్ సూపర్‌స్ట్రక్చర్ డిజైన్‌తో ఈ వంతెన నిర్మించబోతున్నారు. దీనికి రూ.669 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కోసం భూసేకరణ చేయకుండా ప్రస్తుతం ఉన్న హైవే డివైడర్లలో పిల్లర్లు వేసి నాలుగు వరుసలతో వంతెన నిర్మిస్తారు. దీనిపై సాధ్యాసాధ్యాలను చర్చించేందుకు కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో ఎన్ హెచ్ఏఐ అధికారులు సమావేశం నిర్వహించబోతున్నారు.

**త్వరలోనే టెండర్లు పిలవబోతున్నారు.**

తొమ్మిది ప్రాజెక్టుల్లో ఎనిమిది ప్రాజెక్టులకు డీపీఆర్ పూర్తిచేసి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు అప్పగించబోతున్నారు. విజయవాడ-గుంటూరు మధ్యలో ఉన్న కాజా టోల్ ప్లాజాకు తూర్పువైపున కృష్ణా జిల్లాలోని చిన అవుటపల్లి వరకు మరో బైపాస్ రోడ్డు సిద్ధమైంది. 50 కిలోమీటర్ల ఉండే ఈ రహదారికి రూ.2716 కోట్లు కేటాయించారు. అధికారులతో చర్చించి ఈ నెలాఖరుకు మూడు ఎలైన్ మెంట్లను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రధాన కార్యాలయానికి పంపించి వాటిల్లో ఒకటి ఖరారు చేస్తారు. అది ఖరారైన తర్వాతే డీపీఆర్ తోపాటు భూసేకరణ చేస్తారు.

**మార్చిలో వంతెన పనులు**

రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు నిర్మించే వంతెన పనులు మార్చిలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వంతెన నిర్మాణ సమయంలో ట్రాఫిక్ ను మళ్లించాల్సి ఉండటంతో దీనికి సంబంధించిన ప్రతిపాదనలను రహదారులు, భవనాలశాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు. వీటితోపాటు గుంటూరు నుంచి వినుకొండ వరకు 90 కిలోమీటర్లు, బద్వేలు నుంచి నెల్లూరు వరకు 108 కిలోమీటర్లు, నెల్లూరు నుంచి కృష్ణపట్నం పోర్టు వరకు నాలుగు వరుసలుగా రహదారులను అభివృద్ధి చేస్తారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండ మండలంలో ఉన్న కియా కార్ల పరిశ్రమ దగ్గర ఆర్వోబీ నిర్మాణానికి రూ.140 కోట్లు కేటాయించడం జరిగింది.

# వంటశాల ప్రారంభించిన సీఎం, ఒకేసారి 1.20 లక్షల మంది భక్తులకు



అమరావతి : తిరుమలలోని పాంచజన్యం విశ్రాంతి భవనం వెనుక వైపున ఔటర్ రింగ్ రోడ్డు ప్రక్కన అధునాతనమైన వంటశాల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. తిరుమలలో కేంద్రీకృత వంటశాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. సుమారు రూ.13.45 కోట్ల వ్యయంతో రూపొందించిన వంటశాల 37,245 చ. అడుగుల విస్తీర్ణంలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేశారు. వంట, ఆహార ధాన్యాలు, కూరగాయలు, పాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో, మొదటి అంతస్తులో ఆహారం తయారీ, ఆవిరి ఆధారిత వంట, ఎల్పీజీ ద్వారా నడిచే బాయిలర్లు, ఒక ఎగ్జాస్ట్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఈ అధునాతన వంటశాలలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వారాంతపు సెలవులు, యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ కొత్త కేంద్రీకృత వంటశాలలో 1.20 లక్షల మంది యాత్రికులకు అన్నప్రసాదాలు తయారు చెయ్యడానికి అవకాశం ఉంది. సుమారు 1.20 లక్షల మంది భక్తులకు పులిహోర, సాంబర్, రైస్, పొగల్, ఉప్మా సిద్ధం చేసి సీఆర్‌ఓ వద్ద ఇప్పటికే ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందించడానికి ప్రణాళిక రూపొందించారు. ఈ అన్నప్రసాదాలను సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్, పీఏసీ %×%, రామ్ బాగీచా విశ్రాంతి భవనం వద్ద వున్న బస్ స్టాండ్, ఔటర్ క్యూ లైన్ల వెంట ఫుడ్ కౌంటర్లలో పంపిణీ చేస్తారు. అత్యాధునిక వంటశాల ఏర్పాటు చేసిన తరువాత భక్తుల రద్దీ ఎంత ఎక్కువ అయినా ఇబ్బందులు లేకుండా అన్నప్రసాదాలు అందించడానికి అవకాశం ఉంటుందని టీటీడీ అధికారులు అంటున్నారు.

**చిన్నశేష వాహనంపై మురళీ కృష్ణుడు:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై మురళీ కృష్ణుడి అలంకారంలో ఊరేగుతూ శ్రీవారి భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది. చిన్నశేష వాహనం అంటే కుటుంబ శ్రేయస్సుఅని పురాణాలు చెబుతున్నాయి. చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. శనివారం రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఈవో శ్యామలరావు పాల్గొన్నారు.

## Andhra CM Chandrababu Naidu Inaugurates TTD's Vakulamatha Centralised Kitchen At Tirumala For Brahmotsavam



In his first visit after making allegations about the previous YSRCP government's mismanagement, Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu inaugurated the Vakulamata centralised kitchen at Tirumala on Saturday.Naidu had earlier accused the former government, led by Y.S. Jagan Mohan Reddy, of compromising the sanctity of the Sri Venkateswara temple by allegedly using substandard ingredients laced with animal fats in the preparation of the temple's famous laddus, a claim that Jagan's camp firmly denied.Later, Chandrababu Naidu held review with TTD officials at Padmavati Guest House.Tirupati Laddu Case: CM Welcomes SC Decision, Jagan Reddy Says Chandrababu Naidu 'Spreading Fake News'Naidu arrived at Tirumala Hills on Friday staying overnight to take part in the temple rituals. As part of the nine-day annual Brahmotsavam festivities, he offered "Pattu Vastralu" (silk robes) to Lord Venkateswara Swamy on behalf of the state government, a tradition upheld by every chief minister during the festival. Naidu was accompanied by his wife, Bhuvaneswari, and was warmly welcomed by the temple authorities upon his arrival.he couple participated in the rituals, receiving vedic blessings and temple prasadam from the priests. Following the ceremonies, Naidu also released the official 2025 Tirumala Tirupati Devasthanams (TTD) calendar and diary, a yearly tradition.Addressing the gathering, Naidu emphasised the importance of preserving the sacredness of the temple during Brahmotsavam. "I urge everyone visiting the temple to uphold the sanctity of the rituals. The temple is a place of spiritual significance for millions, and we must all contribute to supporting TTD's activities," he said, as per a report on PTI.

## Pune court issues summons to Rahul Gandhi in defamation case filed by Savarkar's grandnephew

Pune (Maharashtra) [India], : A Pune court issued summons to Congress MP and Leader of Opposition in Lok Sabha, Rahul Gandhi and asked him to appear before the court on October 23 in a criminal defamation case filled by the grandnephew of the late Vinayak Damodar Savarkar. According to Sangram Kolhatkar, an advocate representing Satyaki Savarkar, the complaint alleges that the Congress leader made objectionable remarks about the Hindutva ideologue during a visit to the UK last year.Following the statements made by Rahul Gandhi, in April 2023, Satyaki Savarkar, the grandson of one of Vinayak Savarkar's brothers, filed a complaint with a Pune magistrate regarding alleged defamatory comments made by Rahul Gandhi. These remarks were reportedly made during a gathering in London on March 5, 2023.According to the complaint, Gandhi intentionally made false and damaging accusations against Savarkar to tarnish his reputation, causing mental distress to him and his family.The court earlier this year instructed the Pune police to investigate the defamation complaint under Section 202, CrPC.Earlier on Thursday, Savarkar's grandson, as well as Bharatiya Janata Party leaders, came down..

# 'China building infrastructure at LAC but India has Israel-like capabilities to...': IAF Chief

New Delhi: Indian Air Chief Marshal Amar Preet Singh on Friday said India possesses capabilities similar to Israel to strike enemies, referring to India's Balakot airstrikes in 2019. He was referring to Israel's recent campaign against the armed militant group Hezbollah in Lebanon, where senior commanders and the group's leader Hassan Nasrallah were assassinated.Air Chief Marshal AP Singh asserted the importance of air power to protect national security interests from adversaries. He said India has capabilities similar to Israel to target enemies, citing Balakot as an example while emphasising that the Indian Air Force requires more to establish itself as a dominant power. The officer said India is working on the Kusha System, an Extended Range Air Defence System (ERADS), similar to Israel's Iron Dome."We need technology like the Iron Dome. We don't have all the technology but we are working on procuring them. We will receive more weapons to protect all vital installations and we have to set priorities," he added. Singh also spoke about problems in supply chains but said India was taking care of it very well.



**'China rapidly developing infrastructure along LAC'**

Speaking about the situation with Chinese troops in eastern Ladakh, the Air Chief Marshal said China was rapidly developing infrastructure along the Line of Actual Control (LAC) and India was also upgrading its infrastructure in Ladakh. He said India has 83 Light Combat Aircraft (LCAs) and is looking to acquire 97 Mark 1 and Mark 2 aircrafts soon.The Indian Air Force also has a long-range weapon in the pipeline. Singh asserted that the Air Force spent Rs 56,000 crore for the procurement of Mark II LCAs, radars, missiles and other weapons. It is also in the process of introducing a medium-range surface-to-air missile (MRSAM) and the Akash missile system.He also laid a particular emphasis on self-reliance (Atmanirbharta) and 'Make in India' initiative for preparing a robust Indian air defence and respond to foreign adversaries.The Air Force Marshal further asserted that India was ready to take on any intrusion in the country with radars activated 24/7 and all aircraft on alert. He said India is beefing up on new advanced landing grounds and airfields like Nyoma in southern Ladakh. Speaking on aerial offensive and defensive systems, AP Singh said India is currently buying counter-drone systems and modern technology to fight with. The delivery of Tejas aircraft has been delayed but if 24 aircraft are produced every year then the Air Force won't have any problems.India is also awaiting Russia's S400 surface-to-air missile systems, the delivery of which has been delayed by the Russia-Ukraine conflict. Russia has already delivered three units of the long-range missile systems to India under a $5.5 billion deal. Singh said Russia has promised to deliver two more systems by next year.Air Chief Marshal Singh assumed charge as the new chief of the Indian Air Force on Monday. An accomplished fighter pilot with more than 5,000 hours of flying experience, the senior officer will be succeeding incumbent Air Chief Marshal VR Chaudhari who retired from service after helming the force for three years.

# Pawan Kalyan Faces Police Complaint in Tamil Nadu

A police complaint has been filed against Pawan Kalyan, the chief of the Janasena Party and Deputy Chief Minister of Andhra Pradesh, in Madurai, Tamil Nadu.The complaint was lodged by an advocate named Vanchinathan, who accused Kalyan of making inappropriate comments regarding Tamil Nadu's Deputy Chief Minister Udayanidhi Stalin and minorities. Vanchinathan claimed that Kalyan's remarks incited sectarianism, particularly during a recent Varahi Sabha event held in Tirupati on October 3, where Kalyan criticized Stalin without directly naming him.During the Varahi Sabha, Pawan Kalyan made a controversial statement comparing Sanatana Dharma to a virus. He asserted that those who claim they will eradicate such beliefs are misguided. His comments were interpreted as a direct reference to Udayanidhi Stalin, who had previously called for the eradication of Sanatana Dharma, likening it to diseases such as malaria and dengue. This exchange has intensified political tensions between leaders from Andhra Pradesh and Tamil Nadu, particularly as elections approach. Udayanidhi Stalin responded cryptically to Kalyan's remarks, stating, "Wait and see," suggesting that there may be more to come in this escalating political feud. The DMK spokesperson defended their party's stance, emphasizing that they do not target specific religions but rather speak against caste-based injustices. This ongoing conflict has drawn national attention, with implications for both regional politics and broader societal issues.The incident highlights the



increasingly charged political atmosphere in India, especially surrounding discussions of religious identity and communal harmony. As the situation unfolds, it remains to be seen how both leaders will navigate this controversy and what impact it may have on their respective parties ahead of the upcoming elections.

# PM Modi releases 18th instalment of PM Kisan Samman Nidhi; Rs 20,000 cr distributed to farmers

Prime Minister Narendra Modi released the 18th instalment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) scheme in Washim, Maharashtra, on October 5, 2024. This significant event provided direct financial benefits to over 9.4 crore farmers nationwide, totaling more than Rs 20,000 crore through Direct Benefit Transfer (DBT), without any involvement of middlemen.The occasion was attended by prominent dignitaries, including the Governor of Maharashtra, C.P. Radhakrishnan; Minister of Agriculture, Government of India, Shivraj Singh Chouhan; Union Minister of Fisheries, Animal Husbandry, and Dairying, Rajiv Ranjan Singh; Chief Minister of Maharashtra, Eknath Shinde; Deputy Chief Ministers Ajit Pawar and Devendra Fadnavis; and Minister of Soil & Water Conservation, Sanjay Rathod, who also served as the Guardian Minister for Washim and Yavatmal districts.Around 2.5 crore farmers joined the event, including



those at 732 Krishi Vigyan Kendras (KVKs), over 1 lakh Primary Agricultural Cooperative Societies, and 5 lakh Common Service Centres across the country through a webcast. Special events were also organized in various States and Union Territories, celebrating the day of the release as PM-KISAN Utsav Divas.The event marked a significant milestone in the government's ongoing efforts to support farmers and enhance their livelihoods through direct financial assistance.Launched on 24th February 2019, the PM-KISAN scheme provides Rs 6,000 annually to landholding farmers in three equal instalments. The Prime Minister will release the 18th instalment of PM-KISAN on 5th October. With the 18th instalment release, the total disbursement under the scheme will exceed Rs 3.45 lakh crore, supporting more than 11 crore farmers nationwide and further reaffirming the government's commitment to rural development and agricultural prosperity.In Maharashtra, about Rs 32,000 crores have been transferred to around 1.20 crore farmers in 17 instalments of the scheme, which is second highest among all the States in India. In the 18th instalment, around 91.51 lakh farmers will receive the benefits of over ?1,900 crore.Alongside the PM-KISAN instalment distribution, the Prime Minister will also release the additional benefit of around ?2,000 crore to the farmers of the Maharashtra under the 5th instalment of the Namo Shetkari Mahasanman Nidhi Yojana, to further support their efforts.










## తొమ్మిదేళ్ల కెరీర్‌లో తొలిసారి.. ఓపెనర్ కమ్ వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్!



బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమ్‌ఇండియా మరో సిరీస్‌పై దృష్టిపెట్టింది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా ఆదివారం గ్వాలియర్ వేదికగా జరగనుంది.సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ బరిలోకి దిగనుంది. ఒకేఒక్క స్పెషలిస్ట్ ఓపెనర్‌నే ఎంపిక చేయడం గమనార్హం. అతడితోపాటు ఇన్నింగ్స్‌ను సంజూశాంసన్ ప్రారంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రిషభ్‌పంత్‌కు విశ్రాంతినివ్వడంతోపాటు ఇషాన్ కిషన్‌ను బీసీసీఐ పక్కనపెట్టడంతో ప్రధాన వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గా సంజూకి అవకాశం దక్కింది. ఒకవేళ అతడే ఓపెనర్‌గా వస్తే మాత్రం అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నట్లే అవుతుంది. 2015లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సంజూ ఇప్పటివరకు కేవలం 30 టీ20లను మాత్రమే ఆడాడు. ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఓపెనర్‌గా ఆడిన సంజూ.. ఇంటర్నేషనల్ స్థాయిలో మాత్రం ఇలా ఆడటం ఇదే తొలిసారి.

**ఫిట్‌నెస్ టెస్టులో మయాంక్ పాస్!**

గత ఐపీఎల్ సమయంలో గాయపడిన మయాంక్ యాదవ్ అంతర్జాతీయ అరంగేట్రం చేయడానికి సిద్ధమవుతున్నాడు. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన సంగతి తెలిసిందే. అయితే, అతడు ఫిట్‌నెస్ టెస్టులోనూ పాసైనట్లు సమాచారం. దీంతో గ్వాలియర్ వేదికగా జరగబోయే మొదటి మ్యాచ్‌లో ఆడటం దాదాపు ఖాయమని క్రికెట్ వర్గాల మాట. ప్రాక్టీస్ సెషన్‌లోనూ 150 కి.మీ. వేగంతో బంతులేయడం విశేషం. దాదాపు 14 ఏళ్ల తర్వాత గ్వాలియర్ వేదికగా అంతర్జాతీయ మ్యాచ్ జరగనుండటం గమనార్హం. చివరిసారిగా 2010లో గ్వాలియర్ వేదికగా భారత్ - దక్షిణాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్ జరిగింది. సచిన్ తెందూల్కర్ డబుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు.

**షకిబ్ లేకుండా బంగ్లా..**

సీనియర్ క్రికెటర్ షకిబ్ అల్ హసన్ టీ20లకు వీడ్కోలు పలికేశాడు. టెస్టుల్లోనూ అదే బాట పట్టాడు. దీంతో తొలిసారి బంగ్లాదేశ్ షకిబ్ లేకుండా టీ20 సిరీస్‌ను ఆడబోతోంది. మరోవైపు మెహిదీ హసన్ మిరాజ్‌కు దాదాపు 14 నెలల తర్వాత జట్టులో స్థానం దక్కింది. మరోవైపు గ్వాలియర్‌లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టును అడ్డుకోవాలని హిందూ మహాసభ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో భారీ సంఖ్యలో భద్రతా దళాలను అక్కడ మోహరించారు. దాదాపు 2,500 మందికిపైగా పోలీసులను అక్కడ పెట్టినట్లు సమాచారం.

## ఐపీఎల్ 'రైట్ టు మ్యాచ్' రూల్‌పై ఫిర్యాదులు..!




ఐపీఎల్ నిబంధనలపై ఫ్రాంచైజీలు అసంతృప్తిగా ఉన్నట్లు క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. రైటు టు మ్యాచ్‌తోపాటు రిటెన్షన్ విధానంలో ఆరుగురిని తమవద్ద అట్టిపెట్టుకొనే అవకాశం ఫ్రాంచైజీలకు వచ్చింది.కానీ, ఆర్‌టీఎం విషయంలోనే కొన్ని ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. ఈ రూల్‌ను తీసుకొచ్చిన మొదట్లో.. ఆ ఆటగాడి కోసం అత్యధిక బిడ్‌ను దాఖలు చేసి సొంతం చేసుకొనే అవకాశం ఫ్రాంచైజీకి మాత్రమే ఉండేది. కానీ, ఇప్పుడు ఆ రూల్‌ను కొత్తగా అప్‌డేట్ చేసి ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడున్న దానిప్రకారం.. వేలంలో అత్యధిక ధర పలికిన వ్యక్తిని మళ్లీ బిడ్డింగ్ పెంచి తీసుకోవాల్సిన పరిస్థితి. దీంతో ప్లేయర్‌కే ఎక్కువ ప్రయోజనం వచ్చినప్పటికీ.. జట్టుకు మాత్రం కాస్త ఇబ్బందిగా ఉంటుందనేది ఫ్రాంచైజీల వాదన.ఉదాహరణకు.. ఒక ప్లేయర్‌ను టీమ్ 1 మెగా వేలంలోకి వదిలేసింది. అక్కడ అతడిని టీమ్ 2 రూ.6 కోట్లకు సొంతం చేసుకుంది. ఇలాంటప్పుడు టీమ్ 1 తన దగ్గర ఉన్న రైట్ టు మ్యాచ్ కార్డును వినియోగించుకొని ఆ ప్లేయర్‌ను తీసుకోవాలని అనుకుంది. పాత రూల్ ప్రకారం రూ.6 కోట్లు చెల్లించి టీమ్ 2 నుంచి టీమ్ 1 దక్కించుకోవచ్చు. కానీ, ఇప్పుడున్న కొత్త నిబంధనల ప్రకారం బీసీసీఐ మరోసారి ఆ ప్లేయర్ కోసం బిడ్ వేసే అవకాశం ఉంది. అప్పుడు టీమ్ 2 రూ.8 కోట్లకు పెంచి తీసుకుందనుకుంటే.. టీమ్ 1 మళ్లీ ఆ ఆటగాడిని సొంతం చేసుకోవాలంటే అంతే మొత్తం చెల్లించాలి. లేకపోతే ఆ ప్లేయర్ టీమ్2కే వెళ్లిపోతాడు.

**ఆర్‌టీఎం ఉద్దేశం దెబ్బతినే అవకాశం**

ఇలా బిడ్డింగ్‌లు వేయడం వల్ల ఫ్రాంచైజీలు అనుకున్నవిధంగా రైట్ టు మ్యాచ్ ఉద్దేశం దెబ్బతినే అవకాశం ఉందని క్రికెట్ వర్గాల మాట. గతంలో ఆర్‌టీఎం నిబంధన వల్ల సదరు ప్లేయర్ ధర ఎంతనేది ముందే తెలిసేది. నిలకడగా ఉండేది. కానీ, ఇప్పుడున్న ఆర్‌టీఎం రూల్‌తో ఫ్రాంచైజీలు మళ్లీ పోటీపడాల్సి ఉంటుంది. అప్పుడు అతడి విలువపై అంచనాకు రావడం క్లిష్టంగా మారుతుంది. కాబట్టి, ఈ విధానంపై ఐపీఎల్ మెగా వేలం లోపు సమీక్షించాల్సిన అవసరం ఉందని ఫ్రాంచైజీల భావన. ఇప్పటికే రిటెన్షన్‌కు సంబంధించి రూ.18 కోట్ల హై మార్క్‌ను బీసీసీఐ సెట్ చేసింది.

## జక్కన్న.. తారక్‌ను చరణ్ ఫాలో అవుతారా?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. రీసెంట్ గా దేవర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మాస్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించిన ఆ సినిమా.. మంచి టాక్ తో దూసుకుపోతోంది. ప్రపంచవ్యాప్తంగా మంచి వసూళ్లు సాధిస్తోంది. ఇప్పటి వరకు రూ.405 కోట్లు రాబట్టేసింది. దీంతో దేవర బ్రేక్ ఈవెన్ టార్గెట్ ను పూర్తి చేసుకుందని వార్తలు వస్తున్నాయి. దసరా సెలవుల్లో వచ్చిన వసూళ్లంతా లాభాలేనని సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.అయితే దేవరతో మంచి హిట్ అందుకున్న జూనియర్ ఎన్టీఆర్.. ఓ మిథ్ ను బ్రేక్ చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు రాజమౌళితో సినిమా చేసిన తర్వాత నటించే నెక్స్ట్ మూవీ డిజాస్టర్ గా మారుతుందనే సెంటిమెంట్ కొన్నేళ్లుగా టాలీవుడ్ లో ఉంది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ దాన్ని ఫేస్ చేశారు. చివరగా రాజమౌళి తీసిన ఆర్ఆర్ఆర్ లో నటించిన ఆయన.. ఇప్పుడు దేవరతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నారు. 20 ఏళ్ల తర్వాత ఫేమస్ మిథ్ ను బ్రేక్ చేశారు.చెప్పాలంటే జక్కన్న మీద ఉన్న అపవాదును పూర్తిగా తొలగించేశారు! దేవర రిలీజ్ అయ్యాక రాజమౌళి కుమారుడు కార్తికేయ అదే విషయాన్ని ట్వీట్ లో ప్రస్తావించారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ.. ఆర్ఆర్ఆర్ కోసం తొలిసారి రాజమౌళితో స్టార్ హీరో రామ్ చరణ్ వర్క్ చేశారు. ఆ తర్వాత ఇప్పుడు గేమ్ ఛేంజర్ సినిమాతో మరికొద్ది రోజుల్లో సోలోగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మధ్యలో ఆచార్య మూవీ చేసినా.. అది డిజాస్టర్ గా మారింది.ఇప్పుడు సోలోగా చరణ్.. గేమ్ ఛేంజర్ మూవీతో క్రిస్మస్ సమయంలో వస్తున్నారు. దీంతో చరణ్ కూడా మంచి హిట్ కొట్టి.. రాజమౌళి మిథ్ ను మరోసారి బ్రేక్ చేయాలని ఇప్పుడు ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రియులు సోషల్ మీడియాలో అభిప్రాయపడుతున్నారు. ఆర్ఆర్ఆర్ లో తన కో-యాక్టర్ తారక్ దేవరతో మంచి హిట్ అందుకున్నారని.. ఇప్పుడు చరణ్ కూడా అలాంటి విజయమే అందుకోవాలని కోరుకుంటున్నారు. భీమ్ గెలిచేశారని.. ఇప్పుడు రామ్ కూడా గెలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెబుతున్నారు.కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కిస్తున్న గేమ్ ఛేంజర్ మూవీ షూటింగ్ ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. ఓ వైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్.. మరోవైపు షూటింగ్ జరుగుతోంది. మరికొద్ది రోజుల్లో అన్ని పనులు పూర్తి చేయనున్నారు మేకర్స్. రీసెంట్ గా రా మచ్చా మచ్చా సాంగ్ రిలీజ్ చేసి అంచనాలు పెంచారు. దసరా కానుకగా టీజర్ ను విడుదల చేయనున్నారు. మరి గేమ్ ఛేంజర్ మూవీ ఎలాంటి హిట్ అవుతుందో? చరణ్ కూడా రాజమౌళి సెంటిమెంట్ ను బ్రేక్ చేస్తారో లేదో వేచి చూడాలి.

## హీరోలకు మాత్రమేనా బహుమతులు?



మలయాళం హీరోయిన్ దక్షిణాది చిత్ర పరిశ్రమను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేసింది. సినిమాలు విజయం సాధిస్తే హీరోలకు మాత్రమే ఖరీదైన కార్లు బహుమతులుగా అందిస్తారని, హీరోయిన్లను మాత్రం పట్టించుకోరని వ్యాఖ్యానించింది. ఓ సినిమా ప్రమోషన్ లో భాగంగా ఈ వ్యాఖ్యలు చేసింది.హీరోయిన్లను పెద్దగా గుర్తించరు. సినిమా ఫ్లాప్ అయితే అన్ లక్కీ అంటారు. ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందంటారు అంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్ గా మారాయి. ఆమె చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని ఆమెకి నెటి జనులు మద్దతు పలుకుతున్నారు. నిజమే కదా సినిమా హిట్ అయితే హీరోలకు, దర్శకులకు మాత్రం బహుమతులు అందించిన వైనం చూసాం.కానీ హీరోయిన్లను గుర్తించి అలాంటివి అందించినట్లు ఎక్కడా లేదంటున్నారు. ఇలాంటి కానుకలు అందించడం ఎక్కువగా తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో కనినిపిస్తుంటుంది. సక్సెస్ ఇచ్చిన దర్శకులకు ఖరీదైన బహుమతులు అందించిన వైనం తెలిసిందే.మాళవిక తొలుత మాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. అటుపై కన్నడ..హిందీ, తమిళ సినిమాలు చేసింది. ఇటీవల రిలీజ్ అయిన తంగలాన్ తో మాత్రం మంచి విజయం అందుకుంది. %-%రాజాసాబ్%-% సినిమాతో టాలీవుడ్ లోనూ అడుగు పెడుతుంది. తొలి సినిమాలోనే ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన నటిస్తోంది.

## 'ఓజీ' ఇండస్ట్రీ హిట్ గ్యారెంటీ!



పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు మొదలు పెట్టిన సినిమాల్లో హరి హర వీరమల్లు, ఓజీ సినిమాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాలు సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకున్నాయి. ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రం ఒక్క షెడ్యూల్ ను మాత్రమే పూర్తి చేసుకుంది. కనుక రాజకీయాలతో, ఉప ముఖ్యమంత్రిగా ఎంత బిజీగా ఉన్నా ఆ రెండు సినిమాలను పవన్ కళ్యాణ్ ముగించాల్సి ఉంది. ఇటీవలే హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ను పునః ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ క్యాంప్ ఆఫీస్ పక్కనే ఏర్పాటు చేసిన సెట్స్ లో వీరమల్లు పోరాటాలు షూట్ చేశారని సమాచారం అందుతోంది.ఇక సాహో దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఓజీ సినిమా పై అంచనాలు మరింత ఉన్నాయి. పవన్ కి ఇష్టమైన కాన్సెప్ట్, ఈ మధ్య కాలంలో హిట్ కాన్సెప్ట్ గా పేరు దక్కించుకున్న మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఓజీ సినిమా ఎప్పుడు ఎప్పుడు అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఓజీ సంగీత దర్శకుడు అయిన థమన్ ను చాలా మంది అప్‌డేట్ ప్లీజ్ అంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. ఎట్టకేలకు థమన్ నుంచి ఓజీ కి సంబంధించిన మరో అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఆయన ఒక ట్వీట్ లో ఓజీ కచ్చితంగా ఇండస్ట్రీ హిట్ అవుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.థమన్ ట్విట్టర్ లో స్పందిస్తూ... పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కే కాకుండా ప్రతి ఒక్కరికీ ఓజీ ఎప్పుడు వస్తుందా అనే ఆసక్తి ఉంది. సినిమా కచ్చితంగా ప్రతి ఒక్కరు మెచ్చే విధంగా ఉంటుంది. దర్శకుడు సుజీత్ అద్భుతంగా ఓజీని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఇండస్ట్రీ హిట్ గా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. చిత్ర యూనిట్ సభ్యులు ప్రస్తుతం బిగ్ అప్డేట్ ఇవ్వడం కోసం వర్క్ చేస్తున్నారు. త్వరలోనే ఫ్యాన్స్ కోసం ఓజీ నుంచి బిగ్ అప్‌డేట్ వస్తుంది అనే నమ్మకంను థమన్ చేశారు. అంతే కాకుండా ఓజీ సినిమా విడుదల తేదీ విషయంలోనూ అతి త్వరలోనే స్పష్టత వస్తుందని ఆయన మాటల ద్వారా అర్థం అవుతుంది.పవన్ కళ్యాణ్ కి జోడీగా ఓజీ సినిమాలో ప్రియాంకర అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తుంది. బాలీవుడ్ స్టార్ తో పాటు తమిళ నటి శ్రియా రెడ్డి ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుంది. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి వచ్చిన అప్డేట్స్, లుక్స్ తో అంచనాలు పెరిగాయి. పవన్ కళ్యాణ్ ను చాలా విభిన్నంగా చూపిస్తాను అంటూ దర్శకుడు సాహో సుజీత్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చాడు. అందుకే సినిమా పై అంచనాలు భారీగా పెరిగాయి. ఆ కారణంగానే ఎప్పుడు ఎప్పుడు సినిమా విడుదల అవుతుందా అంటూ ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది దసరా లేదా ముందే ఓజీ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

## హార్రర్ డైరెక్టర్‌తో మాస్ రాజా న్యూ కాంబో



మాస్ మహారాజ్ రవితేజ హిట్, ఫ్లాప్ తో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తున్నాడు. ఈ ఏడాది 'ఈగల్', 'మిస్టర్ బచ్చన్' సినిమాలతో ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులకి కనెక్ట్ కాలేదు. అయిన కూడా రవితేజ స్పీడ్ మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం మాస్ రాజా భాను భోగవరపు దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది.రీసెంట్ గా రవితేజ షూటింగ్ లో గాయపడటంతో కొద్ది రోజులు చిత్రీకరణ వాయిదా పడింది. త్వరలో మరల షెడ్యూల్ స్టార్ట్ అయ్యే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఈ సినిమాలో రవితేజకి జోడీగా శ్రీలీల నటిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్ లో ఇప్పటికే 'ధమాకా' మూవీ వచ్చి సూపర్ హిట్ అయ్యింది. ఇదిలా ఉంటే దీని తర్వాత మాస్ మహారాజ్ తమిళ్ దర్శకుడితో మూవీ చేసే అవకాశం ఉందనే ప్రచారం నడుస్తోంది. కోలీవుడ్ లో సుందర్ సి స్టార్ డైరెక్టర్ గా ఉన్నారు.అతని దర్శకత్వంలో తెరకెక్కిన 'అరణ్మనై' సిరీస్ కి తమిళనాట మంచి క్రేజ్ ఉంది. అతను దర్శకత్వంతో పాటు హీరో క్యారెక్టర్స్ కూడా చేస్తూ కోలీవుడ్ లో తనదైన స్టైల్ లో దూసుకుపోతున్నారు. ఇదిలా ఉంటే సుందర్ సి దగ్గర రవితేజకి సరిపోయే కథ ఒకటి ఉందంట. త్వరలో రవితేజకి అతను స్టోరీ నేరేషన్ ఇవ్వడానికి రెడీ అవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్ లో మూవీ ఆల్ మోస్ట్ కన్ఫర్మ్ అయ్యే అవకాశం ఉందనే ప్రచారం నడుస్తోంది.టాలీవుడ్ బడా నిర్మాత ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందంట. అన్ని సెట్ అయితే రవితేజ 76వ చిత్రంగా ఈ సినిమా స్టార్ట్ అవ్వొచ్చని అనుకుంటున్నారు. సుందర్ సి ఎక్కువగా హారర్ లో ఎంటర్టైన్మెంట్ మిక్స్ చేసి కథలు చెబుతారు. రవితేజ కూడా ఎంటర్టైన్మెంట్ తో కూడిన యాక్షన్ సినిమాలు ఎక్కువగా చేయడానికి ఇష్టపడతాడు. కాబట్టి వీరిద్దరి కాంబినేషన్ లో ఒక డిఫరెంట్ ప్రాజెక్టు వచ్చే ఛాన్స్ ఉంటుందని మాస్ రాజా ఫ్యాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.రవితేజ నుంచి ఒక సాలిడ్ సక్సెస్ ని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. 'ధమాకా' తర్వాత ఇప్పటి వరకు రవితేజకి సోలో హిట్ లేదు. భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాతో రవితేజ హిట్ కొడతాడని ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. దాని తర్వాత సుందర్ సి ప్రాజెక్ట్ పైన కూడా నమ్మకంగా ఉన్నారు.

## త్రిష రేర్ రికార్డ్! ఈ మ్యాటర్ తెలుసా?

సీనియర్ బ్యూటీ త్రిష.. ప్రస్తుతం ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న విషయం తెలిసిందే. ఒకానొక టైమ్ లో టాలీవుడ్ ను ఓ రేంజ్ లో ఏలిన ముద్దుగుమ్మ.. ఇక్కడి స్టార్ హీరోలందరి సరసన సినిమాల్లో నటించి మెప్పించారు. ఇండస్ట్రీలో హీరోయిన్ ఫ్రెండ్ క్యారెక్టర్స్ లో నటిస్తూ కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష.. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా మారిపోయారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో యాక్ట్ చేశారు. మరెన్నో హిట్స్ అందుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ నటించి సత్తా చాటారు.అప్పట్లో మోహిని, నాయకి వంటి సినిమాలతో వరుస ఫ్లాపులు మూటగట్టుకోగా.. త్రిష కెరీర్ క్లోజ్ అయిపోయిందని అంతా అనుకున్నారు. కానీ 96 సినిమాతో ఆమె కెరీర్ మలుపు తిరిగింది. అప్పటి నుంచి సరైన ప్రాజెక్టులు ఎంపిక చేసుకుని అదరగొడుతున్నారు. సెకండ్ ఇన్నింగ్స్ లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. బడా ప్రాజెక్టుల్లో నటిస్తూ సందడి చేస్తున్నారు. ఆచితూచి ప్రాజెక్టులు ఎంచుకుంటున్నారు. అదే సమయంలో మంచి హిట్స్ కూడా అందుకుంటున్నారు త్రిష.ఇటీవల పొన్నియన్ సెల్వన్, లియో సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్న త్రిష.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ తో రెండు చిత్రాలు చేస్తున్నారు. విడా ముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీలో యాక్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో త్రిషకు సంబంధించిన ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. తమిళనాడులో రూ.200 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన కోలీవుడ్ మూవీస్ అన్నింటిలో త్రిష భాగమవ్వడం విశేషం. ఇదొక రికార్డు అనే చెప్పాలి.లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన లియో మూవీ.. తమిళనాడులో దాదాపు రూ.230 కోట్లకు పైగా వసూలు చేసింది. అందులో త్రిష.. దళపతి విజయ్ కు జోడీగా నటించిన విషయం తెలిసిందే. స్టార్ క్యాస్టింగ్ విక్రమ్, ఐశ్వర్యా రాయ్, కార్తీతో కలిసి త్రిష నటించిన.. పొన్నియన్ సెల్వన్-1 రూ.220 కోట్లు రాబట్టింది. రీసెంట్ గా త్రిష స్పెషల్ సాంగ్ చేసిన.. దళపతి విజయ్ ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్- ది గోట్ మూవీ.. రూ. 210 కోట్లకు వసూళ్లను సాధించింది.ది గోట్ మూవీలో మట్టా సాంగ్ కు గాను త్రిష చిందులేసి అందరినీ ఆకట్టుకున్నారు. లాంగ్ గ్యాప్ తర్వాత ఆమె మాస్ సాంగ్ కు డ్యాన్స్ చేయడంతో ఫ్యాన్స్ ఫిదా అయ్యారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com